


STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 148 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 శనివారం 23 ఆగస్టు 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




దివంగత షఫీఉల్లా ఖాన్
మాజీ మేనేజింగ్ ఎడిటర్

## కేజ్రీవాల జైలులో ఉంటూ

# ప్రభుత్వాన్ని నడిపారు

### రేపు ఎవరైనా ఇలాగే చేస్తే ..ఎలా ? అందుకే అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం

### విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది కేరళల పర్యటనలో హోంమంత్రి అమిత్ షా


**తిరువనంతపురం,ఆగస్ట్22(సమయజ్యోతి):**

తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును తీసుకు రావడాన్ని హోంమంత్రి అమిత్ షా సమర్థించారు. అవినీతి తదితర ఆరోపణల్లో జైలుకు వెళ్లినా పదవులు పట్టుకుని వేళ్లాడడం వల్లనే ఈ బిల్లు ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్ర్యం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణం లో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో ఢిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. మిగతా 2లో




# కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేదు

-ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా
-అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు
ప్రజలకు కూడా కెసిఆర్ పాలనంటే తెలిసింది
-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్ట్22 (సమయజ్యోతి):**

మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస

మిగతా 2లో...

# బిజెపి అధ్యక్షుడు రామ్ అరెస్ట్ దుర్మార్గం

### బిజెపి అంటే ఎందుకంత భయం ప్రభుత్వంపై బండి విమర్శ

**హైదరాబాద్,ఆగస్ట్22(సమయజ్యోతి):**



భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భాజపా నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు.జీహెచ్‌ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ భాజపా శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గత బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు- అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.



## అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

# దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి

**పాట్నా,ఆగస్ట్22 (సమయజ్యోతి):**

అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ది చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

### బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం

### సూచన ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం



**న్యూఢిల్లీ,ఆగస్ట్22(సమయజ్యోతి):**

బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇరశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

# 25న తెలంగాణ కేబినేట్ భేటీ

### -బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ
### -కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం

**హైదరాబాద్,ఆగస్ట్22(సమయజ్యోతి):**

తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ– సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు– ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు–గా తెలుస్తోంది.

# కేజ్రీవాల జైలులో ఉంటూ ప్రభుత్వాన్ని నడిపారు

మొదటి పేజీ తరువాయి

భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు– నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ– పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు. కొచ్చిలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన తన ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీని, ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని తీవ్ర ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉంటూ సుదర్శన్ రెడ్డి వామపక్ష తీవ్రవాదానికి అనుకూలంగా తీర్పులు ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడితో సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసిందని అన్నారు. ఆయన అభ్యర్థిగా ఎంపిక చేయడంతో కేరళలో కాంగ్రెస్ విజయానికి మిగిలి ఉన్న అవకాశం కూడా చేజారిపోయిందని విమర్శించారు. వామపక్ష తీవ్రవాదానికి సహాయం చేయడానికి సల్వా జుడుం లాంటి వారికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చిన వ్యక్తి ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి అని అన్నారు. ఆ రోజు ఆయన అలాంటి నిర్ణయం తీసుకోకపోతే 2020 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమై ఉండేదని పేర్కొన్నారు. వామపక్షాల ఒత్తిడితోనే కాంగ్రెస్ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి ఎంపిక చేసిందని ఆరోపించారు. ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో అనేక ప్రసిద్ధమైన తీర్పులు ఇచ్చారు. వాటిలో సల్వా జుడుం కేసు చాలా ముఖ్యమైనది. 2011లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి, జస్టిస్ ఎస్–ఎస్ నిజ్జర్లతో కూడిన ధర్మాసనం సల్వా జుడుంను రద్దు చేసింది. సల్వా జుడుం అనేది.. కొంతమంది గిరిజన యువకులు మావోల తిరుగుబాటును ఎదుర్కోవడానికి ఏర్పాటయ్యింది.

మొదటిపేజీ తరువాయి

## కెసిఆర్ పాలనలో యూరియా కొరత లేదు

పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు– చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు– చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది’ అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు– డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించే వారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటు–కు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు–, తెలంగాణలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు అని కేటీఆర్ పేర్కొన్నారు. పరిపాలన తెలియని అసమర్థులు.. రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు.. కన్నీళ్లు మిగిలాయన్నారు.

## పార్లమెంట్‌ను అపహాస్యం చేసిన కాంగ్రెస్

### -వెంకయ్య నాయుడు పోటీ చేసినప్పుడు తెలుగు ప్రైడ్ గుర్తుకు రాలేదా
### -సమావేశల్లో చర్చించకుండా కాలయాపన
### -కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎంపి లక్ష్మణ్

**హైదరాబాద్,ఆగస్ట్22(సమయజ్యోతి):**

వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ముగిశాయి. 21 రోజుల వాడివేడిగా సాగిన పార్లమెంట్ సమావేశాలు గురువారంతో ముగిసినట్లు– బీజేపీ ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ అలజడి, అల్లర్లు చేస్తూ.. ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా వ్యవహరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ ద్వంద నీతి అవలంబించిందని విమర్శించారు. మణిపూర్, ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగాలని మొదట డిమాండ్ చేసిందని పేర్కొన్నారు. రాజ్యసభలో ఆపరేషన్ సింధూర్ చర్చలో పాల్గొనకుండా తోకముడిచిందని ఆయన ఎద్దేవా చేశారు. పదిహేను బిల్లులు ఉభయ సభల్లో ఆమోదం తెలిపితే ఒక్క చర్చలో కూడా కాంగ్రెస్ పాల్గొనలేదని తెలిపారు. చర్చలో పాల్గొనకుండా కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్‌కి ఎజెండా లేకుండా పోయిందని విమర్శించారు. పార్లమెంట్‌లో లేని చర్చకు ఆరోపణలతో రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. చరిత్మకమైన బిల్లులో కాంగ్రెస్ ఎక్కడ చర్చకు రాలేదని స్పష్టం చేశారు. జైల్లో అవినీతి నేతలు ఉండాలని బిల్లు పెడితే కాంగ్రెస్ నేతలు దాన్ని అడ్డుకొని బిల్లులు చించేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెడతామని చెప్పారు కానీ ఇప్పుడు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ నేతలు ప్రజలను భ్రమలకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.కాంగ్రెస్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సదుర్శన్ రెడ్డి తెలుగు ప్రైడ్ అని రేవంత్ రెడ్డి అంటు–న్నారని లక్ష్మణ్ పేర్కొన్నారు. గతంలో పీవీ నరసింహారావును కాంగ్రెస్ ఎలా ఇబ్బంది పెట్టిందో చూశామని తెలిపారు. టి.అంజయ్యను ఏ విధంగా అవమానించారో ప్రజలకు తెలుసని చెప్పుకొచ్చారు. తెలుగు వారైనా వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పోటీ– చేస్తే అప్పుడు కాంగ్రెస్ ఎందుకు మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం ఆరోజు కి పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఆయనను రాజకీయాల్లో నైతిక విలువలు లేకుండా చేశారని కాంగ్రెస్ విమర్శించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎమర్జెన్సీ రోజుల్లో అధికారాన్ని, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని ధ్వజమెత్తారు. పార్లమెంట్ సమావేశాల్లో కాంగ్రెస్ నైజం బయటపడిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి వారి వైఖరి మార్చుకోవాలని లక్ష్మణ్ హితవు పలికారు.

# ఆయిల్ పామ్ సబ్సిడీ ఈ సంవత్సరం ఆఖరు.

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న నేషనల్ మిషన్ అన్ ఎడిబుల్ ఆయిల్స్ – ఆయిల్ పామ్ పథకం లో భాగంగా ఇచ్చే సబ్సిడీలు ఈ సంవత్సరం ఆఖరని బాల్కొండ డివిజనల్ ఉద్యాన అధికారి రుద్ర వినాయక్ తెలిపారు. ఈ సందర్భంగా జలాల్ పూర్ గ్రామంలో లో ఆదర్శ రైతులకు పథకం యొక్క సబ్సిడీలను మండల వ్యవసాయ అధికారి లావణ్య తో కలిసి వివరించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలను ఉపయోగించుకొని రైతులందరూ ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని ఉద్యాన మరియు వ్యవసాయ అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ రేష్మ, రైతులు గుండెటీ మోహన్ రెడ్డి, గంగారెడ్డి, గంగారం, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.



# రెండు పడకల ఇండ్ల కోసం రాస్తారోకో

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

రెండు పడకల ఇండ్లు పంపిణీ చేయాలంటూ బాల్కొండ మండల కేంద్రంలో శుక్రవారం పలువురు మహిళలు రాస్తారోకో జరిపారు. పంపిణీ చేయాల్సిన రెండు పడకల ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించాలని కోరారు. గురువారం రాత్రి కొందరు రెండు పడకల గదుల ఇండ్లను అక్రమంగా ప్రవేశించిన సమాచారాన్ని తాసిల్దార్ శ్రీధర్ దృష్టికి తీసుకుపోగా, ఆయన స్పందించారు. శుక్రవారం రెవెన్యూ యంత్రాంగం, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి అక్రమంగా ప్రవేశించిన వారిని, బయటకు రప్పించారు. అనంతరం ఆ మహిళలు రోడ్డుపైకి వచ్చి రాస్తారోకో నిర్వహించగా ఎస్సై శైలేందర్, వారిని సముదాయించి అక్కడి నుంచి పంపించారు.




# కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ కార్యదర్శినీ కలసిన ఎంపీ జి నగేష్

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 22 బజార్ హత్నూర్**

ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు .గోడం నగేష్ ఢిల్లీ లో కేంద్ర గిరిజన వ్యవహారాల కార్యదర్శి శ్రీ విభు నాయర్ ని కలసి కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి వచ్చే అభివృధి , సంక్షేమ పథకాల బడ్జెట్ విడుదల మరియు రోడ్స్ , సామూహిక భవనాలు , ఏకలవ్య మాడల్ ఆశ్రమ పాఠశాలల మంజూరు గూర్చి చర్చించడం జరిగినది . దినికి ఆయన సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు అని ఎం పీ గోడం నగేష్ తెలిపారు



# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా మహిళలకు జీవనోపాదులు చూపించాలి

# సేర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

**సమయజ్యోతి న్యూస్ ఆగష్టు 22 బజార్ హత్నూర్**

ఇందిరా మహిళా శక్తి కార్యక్ర మాలు అమలులో భాగంగా గ్రా మీణ ప్రాంతాలలో పేద, నిరు పేద మహిళలకు జీవనపాదు లు కల్పించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ కోరారు. శుక్ర వారం సాయంత్రం హైదరాబాదులోని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ మేనేజ్మెం ట్ హైదరాబాద్ కార్యాలయం లో ఈ కో టూరిజం ఒక్కరోజు వర్క్ షాప్ లో కార్యక్రమంలో భాగంగా హైద రాబాద్ లోని ఐ హెచ్ ఎం హె చ్ తెలంగాణ రాష్ట్రంలోని 12 జిల్లాలోని నాన్ ఫామ్ డిపిఎం లకు, ఏపిఎంలకు, టూరిజం స్థ లాలు ఉన్న ఏపీఎంలకు నాన్ ఫామ్ సిఆర్పి లకు ఈకో టూరి జం లో హెూం స్టే స్థాపనలో పుణ్యం పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజ న్ మాట్లాడుతూ చాలా జిల్లా లలో చూడదగిన ప్రదేశాలు పచ్చని కొండలు వాటర్ ఫాల్స్ నదులు కొండలు ఉన్నా కూడా అక్కడ సరియైన సౌకర్యాలు టూరిజం లేకపోవడం వల్ల ఎంతో ప్రకృతితో విలవల లా డుతున్న కొండలను జలపాతాలను ప్రసిద్ధి చెందిన దేవా లయాల స్థలాలను సందేశించ డానికి సరైన వెసులుబాటు లే కపోవడం వల్ల సందర్శకులు విహారయాత్రికులు చూడలేకపోతున్నారని అన్నారు. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వరకు పచ్చని అడవి కుంటాల పోచ్చర జలపాతాలు ప్రకృతి అందమైన కొండలు కుప్తి వద్ద రోడ్డు మలుపు ఇలా చెప్తే చాలా ఉన్నాయని అన్నారు. ఫెసిలిటీస్ లేదని అన్నారు ప్రతి టూరిజం జలపాతం వద్ద ప్రసి ద్ధిగాంచిన దేవాలయాలలో ఉండే ప్రదేశాలలో మహిళలకు టూరిజం దగ్గర ఒంటెజ్లో ప్రోత్స హించాలని. అన్నారు. హెూం స్టేజ్ పరిసర ప్రాంతాలను అలం కరంగా తీర్చిదిద్ది సందర్శకుల ను ఆకట్టుకునే విధంగా ప్రెస్టేజ్ ఉండాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న జనరేషన్ పాత సాంప్ర దాయ సంస్కృతి ని పూర్తిగా మర్చిపోయి మొబైల్ టీవీ ల తో నిమగ్నం అవుతున్నారని అన్నారు.పాత తరాలలో ఉన్న సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేసే గురుతర బాధ్యత నేటి యువతీ యువకులకు ఈ తరం తల్లిదండ్రుల సమాజంపై ఉందని పై ఉందని అన్నారు. టూరిజం ఉన్న ప్రదేశాలలో హెూమ్ స్టే టూరిజం కోసం ముందుకు వచ్చే మహిళా సంఘాల సభ్యులకు మంచి నైపుణ్యము తో కూడిన శిక్షణ ఇచ్చి ఆర్థిక తోడ్పాటు అందించడానికి సిఐఎఫ్ బ్యాం కు నిధులు మంజూరు చేస్తామ ని అన్నారు. ఈ కార్యక్రమంలో నాన్ ఫామ్ డైరెక్టర్ జాన్సన్, రిసోర్స్ పర్సన్స్ అర్చన, రాజేష్, నాగరాజు, రిసోర్స్ పర్సన్ గా వ్యవరించారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో 12 జిల్లాల నుంచి వచ్చిన నాన్ ఫామ్ డిపిఎంలు ఏపీఎం లు టూరిజం ప్రాంతాల ఉన్న మం డలాల ఏపీఎం లు కార్యాల య ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ లు తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ దేవేందర్ రెడ్డి చికిత్సకు ప్రశంసా పత్రం

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 22.**

జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ దేవేందర్ రెడ్డి చికిత్సను గుర్తించి ఆర్మీ మేజర్ ప్రశంసా పత్రాన్ని పంపారు. వివరాల్లోకి వెళ్తే.. గత రెండు నెలల కిందట ఆర్మీ మేజర్ హైదరాబాద్ నుంచి జబల్ పూర్ కు బదిలీ అయ్యాడు. ఈ మేరకు తన కుటుంబంతో కలిసి నిర్మల్ మీదుగా జబల్ పూర్ వెళ్తుండగా... స్థానిక కొండాపూర్ బ్రిడ్జి వద్ద ప్రమాదం జరిగింది. వారిని స్థానికులు నిర్మల్ లోని దేవేందర్ రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి తీసుకువచ్చారు. ఈ మేరకు డాక్టర్ దేవేందర్ రెడ్డి 24 గంటలు హాస్పిటల్లోనే ఉండి మేజర్ కుటుంబానికి అత్యుత్తమ చికిత్సను అందించారు. అనంతరం వారిని ఆర్మీ హాస్పిటల్ కు తరలించారు. దీంతో దేవేందర్ రెడ్డి సేవలను ఆ మేజర్ గుర్తుంచుకొని, నిర్మల్ పోలీసులకు ప్రశంసా పత్రాన్ని పంపించి ,డాక్టర్ కు అందించాలని కోరారు.దీంతో ఈ ప్రశంసా పత్రాన్ని శుక్రవారం జిల్లా కేంద్రంలోని సబ్ డివిజనల్ కార్యాలయంలో ఏఎస్పీ రాజేష్ మీనా డాక్టర్ దేవేందర్ రెడ్డికి అందజేశారు. ఇందులో పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్, రూరల్ ఎస్సై లింబాద్రి ఉన్నారు.




# హర్ కేత్ కో పానీ ప్రతిపాదనలు 3 రోజుల్లో అందించాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

పి.ఎం.కే.ఎస్.వై ప్రతిపాదనలు 3 రోజులలో అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్లో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 ప్రతిపాదనల పై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీ పరిధిలో క్లస్టర్ వాటర్ షెడ్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం క్రైటిరియా, వేయిటేజ్ ఎంపిక చేయాలని అన్నారు. ప్రతి నీటి చుక్కను సమర్ధవంతంగా వినియోగించుకుంటూ పంట పోలాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వంలిహర్ కేత్ కో పానీలి నినాదంతో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 పథకం ప్రవేశ పెట్టిందని అన్నారు. గ్రామాల్లో ప్రధాన మంత్రి కృషి సించాయే యోజన 3.0 క్రింద నూతన ప్రతిపాదనలు శాఖల వారీగా 3 రోజులలో తయారు చేసి డి.ఆర్.డి.ఏ కు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డి ఆర్ డి శేషాద్రి, సిపిఓ మల్లేశం, డిఏఓ అఫ్జల్ బేగం, జిల్లా హార్టికల్చర్ అధికారి లత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 22 బజార్ హత్నూర్**

నేరడిగొండ మండలంలోని వాంకిడి గ్రామానికి చెందిన సాబ్లే దయనంద్ కి మంజూరు అయిన రూ. 11,000/- ల విలువ గల సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కును నేరడిగొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నానక్ సింగ్, మెర్సింగ్, శ్రీను, రాహుల్ ముండే, విజయ్ తదితరులు ఉన్నారు



# గ్రీన్ సిటీకాలనీ లో వైద్య శిభిరం. డ్రై డే పరిశీలించిన వైద్య సిబ్బంది

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

ఆదిలాబాద్ రూరల్ మండలములోని మావల సబ్ సెంటర్లోగల గ్రీన్ సిటీ లో వైద్య శిభిరం ఏర్పాటుచేసినట్టు డా. సర్ఫరాజ్ తెలిపారు,ఇటీవల్ల కురిసిన భారీ వర్షం వల్ల కాలనిలో పక్కనే ఉన్న వాగు ఉప్పొంగి ఇండ్లలో కి నీరు చేరి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కల్గింది, దీనివల్ల జ్వరం, సర్ది, జలుబు, వొళ్ళునొప్పులతో ప్రజలు ఉండగా జిల్లా అధికారుల ఆదేశాలతో మెడికల్ క్యాంపు నిర్వహించినట్టు అంకోలి సిబ్బంది పాల్గొన్నారు,కాలనిలో బ్రీడింగ్ చెక్కర్ సహాయంతో పైరిత్రిన్, టెంపాస్ మందులు చలించడం, ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగింది,కార్యక్రమం లో ఆరోగ్య పరియా వేక్షకులు ఆడే సురేష్, బి.సుభాష్, పడిగేల శీరీష. ఏం యల్ హేచ్ పి,ఆరోగ్య సహాయకులు ఇర్ఫానా, సజిదా, ఆశా సునీతరాణి, బ్రీడింగ్ చెక్కర్ రాహుల్ కాలనీ వాసులు పాల్గొన్నారు,



# పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ చేసిన అధికారులు

**సమయజ్యోతి న్యూస్ ఆగస్టు 22 బజార్ హత్నూర్**

సిరికొండ మండలం లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రారంభం కానున్న అభివృద్ధి పనులు గ్రామీణాభివృద్ధి, ఉపాధి, పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం (ప్రజా పాలనా ప్రభుత్వం)చేపట్టిన 'పనుల జాతర 2025' కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం మండల కేంద్రం లోని గొర్బండ్ లక్ష్మణ్ నిర్మించిన పశువుల పాక ని అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు తో ప్రారంభించరు మరియు సిరికొండ లో గొర్ల మల్లేష్ ఇంటి వద్ద పశువుల పాక మేకల షెడ్డు కోసం భూమి పూజ చేయడం జరిగింది. అట్లనే ఎప్పుడు గ్రామ ప్రజలకు, అధికారులు కు ఎల్లపుడు విపత్తుల సమయంలో లో ఏదైనా గ్రామ పంచాయతీ సమస్య ఉంటే తొందరగా అధికారుల కు చేరావేసి సమస్య ని పరిష్కారం చేసావారకు గ్రామ పరిశుద్ధ పనులు కూడా సకాలంలో చేపట్టిన యువ కారోబారిని రుద్రారపు ప్రవీణ్ సన్మానం చేసి మరియు కేజీవీబీ హాస్టల్ లో మొక్కలు నాటి ఈరోజు పనుల జాతర ఘనంగా ప్రారంభించడం జరిగింది సిరికొండ ప్రత్యేక అధికారి డి ఎల్ పి ఓ ఫణిందర్ ఎంపీడీఓ రవీందర్ ఉపాధి హామీ అధికారి బీంరావ్ టెక్నికల్ అసిస్టెంట్ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ ఈశ్వర్, జీపీ సెక్రటరీ సూర్యప్రకాష్, కారోబారి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చౌవాన్ ప్రకాష్ కంచం లక్ష్మన్ , మైనారిటీ అధ్యక్షులు ఎండి రంజాన్, వీవో బొడ్డు దత్తు,పోయాం భారీక్ రావు, ముక్రం,గణేష్,కాల్వ దత్తు తోకల చిన్న రాజన్న మరియు రైతులు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.



# క్రీడా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

క్రీడా పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల స్థాయి క్రీడా ఉత్సవాలను పోతుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. 3 రోజుల పాటు ముస్తాబాద్ మండల క్రీడా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, బాలురు, బాలికలకు, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, కోకో క్రీడలు సీనియర్, జూనియర్ లెవెల్ జరుగు తున్నాయని, విద్యార్థులు క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నాలని అన్నారు. క్రీడలు ఆడే విద్యార్థులు అందరికీ షూ అందించాలని కలెక్టర్ అన్నారు. క్రీడా పోటీలు ఎండ తీవ్రత లేని సమయంలో పెట్టాలని, స్కూల్ టైమింగ్ దృష్టిలో పెట్టుకుని సాయంత్రం నాలుగు తర్వాత పెడితే ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొని అవకాశం ఉంటుందని అన్నారు. క్రీడలు ఆడటం వల్ల పిల్లల మానసిక, శారీరక ఎదుగుదల పెరుగుతుందని అన్నారు. ప్రతిరోజు కొంత సమయం క్రీడలు ఆడటం వల్ల విద్యార్థులు చదువులు కూడా రాణిస్తారని అన్నారు. మండల స్థాయిలో క్రీడా పోటీలకు మంచి ఏర్పాట్లు చేసిన సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాల్రెడ్డి, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# పనుల జాతర ద్వారా మౌలిక వసతుల కల్పనకు చర్యలు : కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

పనుల జాతర 2025 కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, పనుల జాతర 2025 లో భాగంగా ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో (క్యాటల్ షెడ్) పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ చేశారు. స్వచ్ఛభారత్ మిషన్, ఉపాధి హామీ పథకం, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా చేపట్టబోయే కొత్త పనులను మన జిల్లాలో ప్రారంభించడానికి పనుల జాతర 2025 అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. జిల్లాలోని 12 మండలాల పరిధిలోని అన్ని 260 గ్రామాలలో నేడు "పనుల జాతర-2025" కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధి హామీ పథకం, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాలలో చేపట్టనున్న పనులకు భూమి పూజలు చేస్తున్నామని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్ వాడీ భవనాలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, "ఇందిరా మహిళా శక్తి %-% ఉపాధి భరోసా" క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులు అనగా పశువుల కొట్టం, కోళ్ళ షెడ్, గొర్రెల షెడ్, పండ్ల తోటలు, వానపాముల ఎరువుల తయారీ, అజోలా పిట్ నిర్మాణం, "జలనిధి" క్రింద వాన నీటి సంరక్షణ-భూగర్భ జలాలు పెంచే ఫారమ్ పాండ్స్, ఊట కుంటలు వంటి పనులకు ఈ కార్యక్రమం కింద చేపడుతున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు అనగా ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్-ఇంజనీరింగ్, వాటర్ షెడ్ వంటి అన్ని విభాగాల అధికారులు



సమన్వయంతో పనిచేసి పనుల జాతర అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేషాద్రి, ఈ.ఈ పి.ఆర్. సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముస్లింల ఈద్గా, కబరేస్తాన్ లో ఇబ్బందులపై కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన ఆర్పీఐ (ఏ)

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి మందమర్రి**

మందమర్రి సింగరేణి ఉన్నంత పాఠశాల వెనుకలో ఉన్న ముస్లింల ఈద్గా, అబ్రస్తాన్ (స్మశాన వాటిక) లో ముస్లింలలో ఎవరైనా మృతి చెందుతే రాత్రి సమయంలో దహన సంస్కారం నిర్వహిస్తే ముస్లింలకు ఇబ్బంది కలుగుతుందని ప్రభుత్వం సోలార్ స్ట్రీట్ లైట్ లను పెట్టారు అలాంటి స్ట్రీట్ లైట్ లు గత కొన్ని నెలలుగా పనిచేయడం లేదని, అలాగే స్మశాన వాటికకు వెళ్లే దారిలో చెత్త డంప్ చేస్తున్నారని వీటిని బాగు చేయాలని మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాయలింగు కు వినతి పత్రం అందజేసిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) నాయకులు. ఈ సందర్భంగా పార్టీ ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండి రహమత్ ఖాన్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు చెందిన స్మశాన వాటిక (కబరేస్తాన్) ఈద్గా లలో సోలార్ లైట్ లు పనిచేయడం లేదని ముస్లింలు మృత్తి చెందిన వారిని రాత్రి వేళల్లో దహన సంస్కారం కార్యక్రమం చేసేటప్పుడు వెలుతురు లేక విషపూరిత పాములు వస్తాయని భయంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముస్లిం మైనార్టీ ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే వాటి స్థానంలో కొత్త సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, అలాగే స్మశాన వాటిక దారిలో ట్రాక్టర్లతో చెత్త వేస్తున్నారని అన్నారు. ఈ విషయాలపై మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ



కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ పులిపాక శ్రీనివాస్, అధ్యక్షులు గుడికందుల తిరుపతి, ఉపాధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, కార్యదర్శి మామిడిపెల్లి ప్రకాష్, దర్శనాల వెంకటస్వామి, కన్నూరి కృష్ణ లు పాల్గొన్నారు.

# విద్యాలయం ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

విద్యాలయాల ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలో కిచెన్, స్టోర్ రూమ్ ఇతర గదులు అన్నిటిని తిరిగి వంటకాలను, పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో అందిస్తున్న అన్ అకాడమీ ఆన్లైన్ కోచింగ్ తరగతులను పరిశీలించారు. కొన్ని రోజులుగా ఇంటర్నెట్ సమస్య ఏర్పడినదని ప్రిన్సిపాల్ తెలుపగా పై అధికారుల దృష్టికి ఎందుకు తీసుకురాలేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 8,9,10 విద్యార్థులకు సైన్స్, మ్యాథ్స్ పాఠాలను బోధించారు. పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తా చెదారం లేకుండా చూడాలని పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. విద్యాలయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# ప్రజాస్వామ్యంలో నిరంకుశం పనికిరాదు !

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారత దేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశమనే విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవ స్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలాగే మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహం కారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ, మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచి పోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమీచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారంలో ఉండగా కెసిఆర్ తరచూ మండిపడుతూ వచ్చారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇప్పుడాయన కేవలం తను సృష్టించుకున్న ఏకాంతంలో గడుపుతున్నారు. ప్రజల్లో ఎక్కడా కానరావడం లేదు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. అధికారంలో ఉండగా జనగ్ కూడా అదే తరహాలో ఐదేళ్లు అధికారం ఏలారు. జనాలను దూరంగా పెట్టారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు తమగతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచింది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా.. ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని రాజ్యమేలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ మహాశయుడు ఆనాడు ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోస్సోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. దివంగత ప్రజాయుద్దనౌక గద్దర్, కోదండరామ్ తదితర తెలంగాణ ఉద్యమకారులను కూడా కెసిఆర్ దూరం పెట్టిన విషయాన్ని జనం చూశారు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లుగా వ్యవహరించారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా తయారు చేశారు. అందుకే జనం వారిని కూడా నిరంకుశంగానే దూరం పెట్టారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖాజానాను ఊడ్చేస్తున్న నాయకులు ఎప్పటికైనా జవాబుదారీగా ఉండాల్సిందే. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కో వాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ప్రజాస్వామ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థలను కాపాడుకోవాల్సి ఉంది. పాలకులు ఇది గమనించి తమపనితీరును మెరుగు పర్చుకుంటే మంచిది. అలాకాకుండా నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు. ప్రజలతో మంచి అనిపించుకునేలా నిర్ణయాలు తీసుకోవాలి.

# పల్లె,పట్టణం తేడా లేకుండా జోరుగా నాటు కోళ్ల

సమయజ్యోతి ప్రత్యేకం



విక్రయాలు." కొక్కొరొకొ ఈ పిలుపు అందరికి తెలిసిందే.ఉదయం అలారం కి ముందే కోడి కూత తో లేచి మన నిత్య జీవిత కార్యక్రమాలు ప్రారంభ మవుతాయి.పాత కాలపు సినిమాలలో నాటు కోడి గురించి వివరించిన సంధర్భములు వున్నాయి.పాటలూ కూడా వున్నాయి. నాటుకోడి కూర అన్న ,వాని గుడ్లు అన్నా ఇష్ట పడని వారు ఉండరు.అందరికి అందుబాటులో అన్ని సమయాల్లో చవకగ దొరికేది బాయిలర్ కోడి చికెన్.కాని నేడు ప్రతి చికెన్ సెంటర్లలో దర్శన మిస్తూ వున్నాయి నాటు కోళ్ళు. ధర కాస్త ఎక్కవ అయిన లొట్టలు వేసుకుని తినే ఆహారం నాటు కోడి.పెళ్లిళ్ల లో కూడా ఇటీవల నాటుకోడి పులుసు,వేపుడు ప్రత్యేక వంటకం గా నిలుస్తుంది.నాటు కోడి గుడ్లు చిన్నగా వున్న రుచి మాత్రం చెప్పలేనిధి.పల్లెలు, పట్టణాల్లో కూడా నాటుకోడి అంటే ఇష్టపడే వారి సంఖ్య రోజరోజుకు పెరిగిపోతోంది. ఆదివారాలు, పండుగలు, సెలవుదినాలు, బర్త్‌డేలు, ఇయర్ ఎండింగ్ పార్టీలు ఏవైనా సరే అందరికీ ఇప్పుడు ముందుగా నాటుకోడే గుర్తుకు వస్తోంది. నాటు కోడి పులుసు కోసం జనాలు లొట్టలు వేస్తు న్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగా మార్కెట్‌లోనూ నాటు కోళ్ల సరఫరా పెరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి చాలా మంది పట్టణాలకు తీసుకొచ్చి అమ్మతున్నారు. కొన్ని చోట్ల హైవేలపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఫోన్ చేస్తే చాలు ఆర్డర్ తీసుకుని తెచ్చి ఇస్తున్నారు. కాస్త ధర ఎక్కువైనా సరే నాటుకోళ్లను తినేందుకు జనాలు ఇష్టపడుతున్నారు. దీంతో నాటు కోళ్ల పెంపకంపై యువత, రైతులు ఆసక్తి చూపిస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు,మండలాలు, గ్రామాలలో రోడ్ల వెంబడి నాటు కోళ్ల విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి జోరుగా అమ్మకాలు జరుపుతున్నారు. కోళ్ల ఫారాల వద్దనే.. కాంటాలు ఏర్పాటు చేసి తూకం వేసి వీలైతే అక్కడే వండుకునేందుకు సిద్ధంగా చికెన్ కొట్టి ఇస్తున్నారు. నాటు కోడి కిలోకు రూ. 350 నుంచి రూ. 500 వరకు విక్రయిస్తున్నారు. కొన్ని బ్రాండ్‌ల పేరుతో ఖడక్నాధ్ కోడి నల్లగా వుండి మంచి పోషక విలువలు గలిగి వుండడం వల్ల 600 నుండి ఏకంగా రూ. 700కిలో వరకు విక్రయిస్తున్నారు. ప్రత్యేక పార్టీలు, విందులకు అక్కడే వండి మరి డెలివరీ చేస్తూ మరికొందరు ఉపాధి పొందుతున్నారు. నాటుకోడి పులుసు, బొంగు చికెన్, కుండ చికెన్, కల్లు చికెన్ పేరుతో రకరకాల వంటకాలను రుచి చూపిస్తూ నాటు కోళ్లను జోరుగా విక్రయిస్తున్నారు.కొన్ని హొటల్లో ప్రత్యేకంగా నాటు కోడి పులుసు,ఫ్రై ని అందిస్తూ వున్నారు.ఆదివారం వచ్చిందంటే చాలు పట్టణాలు, నగరాలు,పల్లెల్లో వీని కొనుగోలు కోసం మాంసం ప్రియులు బారులు తీరుతు వున్నారు.కరొన నేపధ్యం లో శరీరం లో రోగ నిరోధక శక్తి ఎక్కువగా పెంచడానికి కోడి మాంసం తినడం వల్ల పోషకాలు విరివిగా అందుతాయని ప్రచారం జరగడం తో పల్లె,పట్టణంఅనే తేడా లేకుండా ఖర్చు కి వెనకాడ కుండా వీనిని యిష్టం గా ఆరగినస్థా వున్నారు. ఉన్నత చదువులు చదివినా వారే వీనిని పెంచుతూ ఉపాధి పొందుతూ వున్నారు.కరోనా వైరస్ విజృంభన త్వరాత నాటు కోళ్ల విక్రయిలు మరింత జోరందుకున్నాయి. నాటు కోడి తింటే కరోనా వైరస్ దరిచేరదనే నమ్మకం వైరస్‌కంటే వేగంగా వ్యాప్తి చెందింది. లాక్‌డౌన్‌లో అనేక మంది యువత ఉపాధి కోల్పోయి హైదరాబాద్ వంటి పట్టణాలనుంచి ఊళ్లకు తిరిగి వచ్చేశారు. ఈ క్రమంలో వారు ఉపాధి మార్గంగానూ నాటు కోళ్ల పెంపకాన్ని ఎంచుకుని మంచిలాభాలు గడిస్తున్నారు. అన్ని ప్రాంతాల లోబ్రాంచీలు ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. వాటిని తీసుకొచ్చి వ్యవసాయ బావుల వద్ద షెడ్డులు ఏర్పాటు చేసి కోడి పిల్లలను పెంచుతున్నారు. ఒక్కో కోడి పిల్ల ధర సుమారుగా రూ. 30 నుంచి రూ. 45 మధ్య ఉంటుంది. సీడ్ ను బట్టి ధరలో మార్పు ఉంటుంది. ఒకకోడి పిల్లలు సుమారు మూడు నెలల వరకు 2 నుంచి 3కిలోల బరువు వస్తుంది . కోడి మార్కెట్‌లో విక్రయించే వరకు తగిన జాగ్రత్తలు పాటించాలి. కోడి బరువు పెరిగే కొద్ది దానా ఎక్కువ వేయాల్సి ఉంటుంది. ఎక్కువగా మొక్కజొన్న దానాను రైతులు వినియోగిస్తున్నారు.నాటు కోడి పరిశ్రమ ని అభివృద్ది చెయడానికి మన వంతుగా కృషి చేయాలి.నాటు కోడి ని ఆహారం గా తప్పక తీసు కోవాలి.ప్రతి గ్రామములో యువత, మహిళలు,రైతులు వీనిని పెంచడానికి ముందుకు రావాలి.వీని ప్రయోజనాలు అందరికి తెలియ జెప్పి ఆదాయాన్ని పొంధుధాం.

కామిడి సతీష్ రెడ్డి,జడలపేట, జయశ%శీ%కర్
భూపాలపల్లి జిల్లా.9848445134.
తెలంగాణ సామాజిక
రచయితల సంఘం అధ్య క్షులు

# తలమడుగు మండలంలో వరద ప్రాంతాలను విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ జిల్లా,తలమడుగు మండలంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం వరద ప్రభావిత ప్రాంతాలను విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా ఉండం గ్రామంలో మెడికల్ క్యాంప్,కొత్తూరు వరద ముంపు ప్రదేశంలో పంట నష్ట పరిశీలన,తలమడుగు ఫ్యాక్స్ కేంద్రం,గోదాములో ఉన్న యూరియా స్టాక్ వివరాలు,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన,డొ ర్లి గ్రామం లోని శిధిలావస్థలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను సందర్శించారు. తలమడుగు మండలం యొక్క వివిధ గ్రామాలలో ఏర్పడిన పరిస్థితులను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఉండం గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను సందర్శించి అక్కడి వైద్య సేవల పై అధికారులతో చర్చించారు.అనంతరం కొత్తూరు గ్రామం లో వరద ముంపు ప్రాంతాల్లో పంట నష్టాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు.అలాగే తలమడుగు ఫ్యాక్స్ కేంద్రం,గోదాములో ఉన్న యూరియా నిల్వలపై సమీక్ష నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి,పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.తరువాత డొర్లి గ్రామంలోని శిధిలావస్థలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలే కురిసిన వర్షాలకు జిల్లాలో పంటలు రహదారులు,వంతెనలు దెబ్బతిన్నాయని ఈ క్రమంలో తలమడుగు మండలం లో పంటలు,లోలైన్ ఏరియాలు,రహదారులు దెబ్బతిన్న వివరాలను సంబధిత అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని, ప్రత్యామ్నాయ,శాశ్వత పరిష్కార సర్వే నిర్వహించి నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగు తుందని అన్నారు.వర్షాల అనంతరం వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ క్యాంపులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,క్యాంపులు నిర్వహించే చోటకు వెళ్లి పరీక్షక చేసుకోవాలనీ అన్నారు.అలాగే గ్రామ ప్రజలు ఇంటిని,ఇంటి ఆవరణ ను శుభ్రంగా ఉంచుకోవాలని,నీరు నిలువకుండ చూడాలని,దోమలు,ఈగలు వాలకుండా పరిశుభ్రంగా ఇంటిని ఉంచుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలనీ హితవు పలికారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహశీల్దార్ రాజ్ మోహన్,డిఏఓ శ్రీధర్ స్వామి,సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

## నిందితున్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

భూమి ని రిజిస్ట్రేషన్ చేయడం కోసం 5 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జాయింట్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో శుక్రవారం ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ 2 గా పని చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి భూమిని రిజిస్ట్రేషన్ చేయడం కోసం డాక్యుమెంట్ రైటర్ ముదస్సిర్ షా నుండి ఒక డాక్యుమెంట్ (గిఫ్ట్ డీడ్) కు సంబంధించి 5వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో,లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని విచారిస్తున్నారు.లంచాలు తీసుకోవడం నేరమని,ఎవరైనా అధికారులు లంచాలు తీసుకుంటే ఏసీబీ అధికారులను సంప్రదించాలని ఏసీబీ డీఎస్పీ మధు తెలియజేశారు.



# ఘనంగా పొలాల పండుగ

సమయజ్యోతి న్యూస్ గుడిహత్నూర్

వ్యవసాయ పనులతో అలసిపోయిన బసవన్నలకు పూజించే పండుగ పోలాల అమావాస్య ఎడ్ల పండుగగా ప్రసిద్ధి చెందిన పొలాలను శ్రావణమాసం చివరలో జరుపుకుంటారు మండల వ్యాప్తంగా శుక్రవారం ఉత్సవాలు నిర్వహించారు ఉదయమే రైతులు తమకు సాగులో తోడునీడగా నిలిచే ఎడ్లను శుభ్రంగా కడిగి ముస్తాబు చేసి కొమ్ములకు రంగులు వేసి వీపుపై జూలు మెడలో గంటలు వేసి అలంకరిస్తారు సాయంత్రం ఎద్దులతో రైతులు స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం చుట్టూ ఐదు ప్రదక్షణ చేసి అనంతరం ఎద్దులకు ప్రత్యేకించి చేసిన వంటకాలను నైవేద్యంగా తినిపిస్తారు అనంతరం తమతో కష్టపడ్డ బసవన్నలకు పూజించి పాడిపంటలు సమృద్ధిగా పండాలని దేవుని ప్రార్థించారు



# రైతులకు ఉత్తమ సేవలు అందించాలి : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ద్వారా రైతులకు ఉత్తమ సేవలు అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. ఇందిరా మహిళా కింద ముస్తాబాద్ మండల కేంద్రంలోని శుభోదయం గ్రామైక్య మహిళా సంఘం వారిచే ఏర్పాటు చేసిన నూతన ఎరువుల దుకాణ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళా శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లు అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు, జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నట్టు, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. మహిళలు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రణాళిక ప్రకారం వ్యాపారం చేసుకొని ఆర్థికంగా వృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి, డిపిఓ అఫజలి బేగం, ఏఎంసీ చైర్మన్ తలారి రాణి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి, నాయకులు గజరాజు, ఉచ్చిడి బాల్రెడ్డి, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, ప్రజలు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# రైతులకు ఉపయోగకరమైన పనులు చేపట్టాలి : జిల్లా కలెక్టర్

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో ఆగస్టు 22.

జాతీయ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద రైతులకు, కూలీలకు ఉపయోగకరమైన పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్‌లో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ నిధులతో నిర్మించిన పశువుల పాకను లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ ఉపాధి హామీ పనుల్లో రైతులకు ఉపయోగపడే గొర్రెలు, పశువుల పాకలు, పౌల్ట్రీ, పొలంబాటలు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ స్థాయిలో ప్రజలకు ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. జిల్లాలో 100% అక్షరాస్యత సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం వచ్చేటట్లు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వాలంటీర్లను నియమించి అక్షరాస్యతను పెంపొందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అనంతరం 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఎంపీడీవో గజానన్, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నిమ్మల శ్రీనివాస్



సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బిజెపి నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నిమ్మల శ్రీనివాస్ నియామకం జరిగింది. తన నియమాకానికి చొరవ తీసుకున్న పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, మాజీ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణమ్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, పార్టీ నాయకులకు కార్యకర్తలకు శ్రీనివాసు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపీ నిధులు 4 లక్షలు మంజూరు ఉత్తర్వు ప్రతి అందజేత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలోని మేరు సంఘం కమ్యూనిటీ హాల్ కు నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఎంపీ నిధులు 4 లక్షలు మంజూరు చేసిన ఉత్తర్వు ప్రతిని మండల బీజేపీ అధ్యక్షులు అంబటి నవీన్, నాయకులు, మేరు సంఘం సభ్యులకు అందజేశారు. మేరు సంఘం నాయకులు సభ్యులు కలిసి, ఎంపీ అరవింద్, ఇంచార్జ్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బూసం సత్యనారాయణ, తోట చిన్నయ్య, ఆరెపల్లి నర్సయ్య, లింగాగౌడ్, చేపూర్ గంగాధర్, కొత్తింటి రాకేష్, సుంకం శ్రీనివాస్, తోట నవీన్, మోహన్, బాలయ్య, వినోద్,లింగం, ఉట్నూర్ రాంకిషన్, అందె గిరి, తోపారం అశోక్, బూర్గు భోజందేర్, మేరు సంఘ సభ్యులు కోడిచర్ల రామకృష్ణ, దికొండ శ్రీనివాస్, దికొండ రమేష్, విజయ్, రామ్మోహన్, దశరథ్, ప్రసాద్, నరేందర్ ఉన్నారు.



# ప్రాజెక్టుపై సందర్శకుల తాకిడి.. పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలి : సిపి సాయి చైతన్య

సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో

పోచంపాడు ప్రాజెక్టు వద్ద సందర్శకుల తాకిడి ఎక్కువ అవడంతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టాలని నిజమాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. ఆయన శుక్రవారం పోచంపాడు గ్రామంలోని ఎస్సారెస్పీ ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో సందర్శించిన అనంతరం స్థానిక పోలీసులతో మాట్లాడారు. ప్రాజెక్ట్ గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున గోదావరి పరివాహక ప్రజలు, ప్రాజెక్టు దిగువన గోదావరి నది పరిసర ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు, సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని హెచ్చరిక చేశారు. అత్యవసర సమయంలో సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని లేదా డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712659700 సంప్రదించాలని తెలియజేశారు. వాహనాల పార్కింగ్ లో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సందర్భంగా ఆర్మూర్ ఏసిపి వై. వెంకటేశ్వర రెడ్డి, రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి , ఎస్సై జె. సుహాసిని పాల్గొన్నారు.



# కొత్త మహిళా సంఘాలు ఏర్పాటు చేయాలి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

వృద్ధులు, వికలాంగులు, కిషోరబాలికలతో కొత్త మహిళా సంఘాలు ఏర్పాటు చేయాలని జిల్లా ప్రాజెక్టు నిర్వాహకులు రాచయ్య పేర్కొన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం పుష్ప మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించటానికి సామజిక, ఆర్థిక, రాజకీయ, అంశాల పై, మహిళాల చట్టాల పై అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బి.గంగారం, మండల సమాఖ్య అధ్యక్షురాలు బి. స్వరూప, గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు, సిసిలు, మండల సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థినీలు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్

ఉట్నూర్ మండల కేంద్రంలో ట్రైబల్ వెల్ఫేర్ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలు అథ్లెంటిక్స్ కు ఎంపికవడం హర్షనీయమని శుక్రవారం ప్రిన్సిపాల్ భానోత్ హరిత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయిలో రన్నింగ్ పోటీల్లో రేణుక, సావిత్రిబాయి, మాధవి, లాంగ్ జంప్ లో అశ్విని, మాధవి, షాట్ పుట్ లో లక్ష్మీ, సోనాలి విజేతలుగా నిలిచి, రాష్ట్రస్థాయి అథ్లెంటిక్స్ పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు .ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీవాణి, బుర్ర మానస, కొరిమి ప్రత్యూష, పూర్ణిమ, శారద, శరణ్య, రాణి, లక్ష్మీ ప్రసన్న, శిరీష, సంధ్య, హారిక లక్ష్మి, స్వప్న, శ్రీదేవి, పిడి అన్నపూర్ణ పాల్గొన్నారు.



# ములుగు పల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సాంబశివరావు

సమయజ్యోతి ప్రతినిధి భూపాల్ పల్లి

మహా ముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులుగా కైరిక సాంబశివరావు విధుల్లో చేరారు ఈ మేరకు హాజరు పట్టికలో సంతకం చేసారు అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు తో సమావేశం నిర్వహించి ములుగు పల్లి పాఠశాల అభివృద్ధి కి కృశి చేస్తానని కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాల లలో విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేస్తానని అన్నారు అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు నూతన ప్రధానోపాధ్యాయులు సాంబ శివ రావు ను పూల బొకేలు శాలువాతో సన్మానం చేశారు పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ ఉపాధ్యాయులు అనిల్ నాయక్ కామిడి సతీష్ రేడ్డి సుంకు చంద్ర కళ పెనుకుల యాదగిరి గొంతి సుధాకర్ రెడ్డి ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొంకల గీతా రేడ్డి నాగరాజు సంపంగి సదయ్య పాల్గొన్నారు




# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పనుల జాతర దోహదం

## గ్రామసభలలో పాల్గొని మాట్లాడుతున్న ఎంపీడీఓ విజయలక్ష్మి

సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పనుల జాతర కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం పనుల జాతర గ్రామ సభలను గురుజాల, ఖాన్ దొడ్డి,హిందూపూర్, ముడుమాల్, మురహార దొడ్డి,గుడెబల్లూర్, కున్సీ, చేగుంట గ్రామాలలో ఎంపీడీవో మరియు పంచాయతీ కార్యదర్శులు ఆయా పంచాయతీ కార్యాలయంలో గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో విజయలక్ష్మి ఖాన్ దొడ్డి గ్రామసభలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ నిధుల ద్వారా ఇందిరా మహిళా శక్తి,ఉపాధి భరోసా కింద పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కంపోస్టు గుంతలు, సేద్యపు బావులు,వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే పొలం బాటలు, కోళ్ల ఫారాలు,నర్సరీల పెంపకం, జల నిధి కింద చెక్ డ్యాములు, ఊట కుంటల నిర్మాణాలు చేపట్టవచ్చునని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. అదేవిధంగా ఖాన్ దొడ్డి గ్రామానికి అంగన్వాడీ భవనం మంజూరు అయిందని తెలిపారు. అనంతరం ఎంపీడీవో విజయలక్ష్మి కు గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ పనుల జాతర కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,వార్డు మెంబర్లు, ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు గ్రామ యువకులు పాల్గొన్నారు.



# మీ సేవా సెంటర్‌లో ఆన్లైన్ బెట్టింగ్.. చెక్ పెట్టిన పోలీసులు.

## సుమారుగా కోటిన్నర విలువ గల ఆస్తుల స్వాధీనం

## నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల మీడియా సమావేశం

**సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, ఆగస్టు**




నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల నిర్మల్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతు గత ఏడాది కాలంగా భైంసా ప్రాంతంలో ఆన్లైన్ బెట్టింగ్ జోరుగా నిర్వహిస్తున్న బెట్టింగ్ ముఠా సభ్యుని నిర్మల్ పోలీసులు పట్టుకోవడం జరిగింది అన్నారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, భైంసా పట్టణానికి చెందిన సయ్యద్ ఆజమ్.ఇతను మీ సేవ సర్వీస్ సెంటర్ నిర్వహిస్తాడు. ఇతను All pan-nel.com అనే బెట్టింగ్ ద్వారా ఈ కార్యకలాపాల్ని నిర్వహిస్తాడు.దీనికి సంబంధించి బాధితుల వద్ద బ్యాంక్ ఖాతాలు తీసుకొని, వారి ఇంటర్నెట్ బ్యాంకింగ్ యాక్సిస్ కూడా తీసుకొని, వాళ్ల ట్రాన్జక్షన్స్ అన్ని కూడా ఇతని అధీనంలో పెట్టుకుని వారికి నెలకు కొంత డబ్బులు ఇస్తాను అని ఒప్పందం కుదుర్చుకుంటాడు. ఇలా బెట్టింగ్ లో వచ్చిన డబ్బులను వేరే అకౌంట్ లో వేస్తూ ఉంటాడు.దానికి సంబంధించిన ఇన్కమ్ టాక్స్ ప్రూఫ్ ల కోసం ఫేక్ సర్టిఫికెట్స్ ని క్రియేట్ చేస్తూ ఉంటాడు. ఇన్కమ్ సర్టిఫికెట్స్ ని ఐటీ రిటర్న్ ఫేక్ గా క్రియేట్ చేసి ఈయన దగ్గరనే ట్రాన్సాక్షన్స్ రైట్స్ మొత్తం పెట్టుకుంటాడు.ఇలా వాళ్లకి నెలకి ఎంతో కొంత ఇస్తూ ఉంటాడు.ఇలా ఈయన ద్వారా కొంతమంది మోసపోతారు లక్షల్లో డబ్బులు ఇవ్వకుండా వాళ్ళని ఇబ్బంది పెడుతూ ఉంటాడు. మరియు డబ్బులు ఇవ్వకుండా బెదిరిస్తాడు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించడం జరిగింది.

ఇది వరకే ఈ కేసులో ఎనిమిది మందిని రిమాండ్ కు తరలించడం జరిగింది.ఇంకా లోతుగా అధ్యయనం చేసి ఇందులో ఇంకెవరు ఉన్నారు, వారిని కూడా త్వరగా పట్టుకోవాలనే లక్ష్యంతో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు ఏఎస్పి భైంసా అవినాష్ కుమార్ నేతృత్వంలో ప్రత్యేక బృందం ఏర్పాటైంది. ఇందులో ప్రధాన నిందితుడు భైంసా పట్టణానికి చెందిన ఇర్ఫాన్ కాగా, సయ్యద్ ఆజమ్ కూడా సహనిందితునిగా ఉన్నాడు. ఈ బృందం ఓవైసీ నగర్ మందిర సమీపంలో టౌన్ సిఐ గోపీనాథ్ తో కూడిన పోలీస్ బృందం గురువారం రాత్రి మెరుపు దాడి చేసి బెట్టింగ్ నిర్వాహకుణ్ణి అదుపులోకి తీసుకున్నారు.

**నిందితుని నుండి స్వాధీన పరుచుకున్న వస్తువులు**

1. 16.3 లక్షల రూపాయల నగదు
2. 384.38 గ్రాముల బంగారు ఆభరణాలు(లక్క మరియు దారం తో పాటు కలిపి)
3. 55 గ్రాముల,24 క్యారెట్లు గల మూడు బంగారు బిస్కెట్ బిల్లలు
4. ఆస్తికి సంబంధించి 21 దస్తావేజులు
5. మూడు మొబైల్ ఫోన్లు (ఇందులో ఒకటి పని చేయని ఎమ్.ఐ ఫోన్)
6. ఒక లక్ష రూపాయల విలువ చేసే రోల్ గోల్డ్ వస్తువు
7. ఎనిమిది ఏటీఎం కార్డులు
8. నిందితుని వద్ద ఉన్న బాధితుల యొక్క పాన్ మరియు ఆధార్ కార్డులు

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...**

జూదం, బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ఇలాంటి నేరాలకు పాల్పడితే ఎవరినీ వదలబోమని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల హెచ్చరించారు.ప్రజలు కూడా ఇలాంటి ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలకు లోబడకుండా జాగ్రత్త వహించాలని, ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్టు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసు ను ఛేదించడంలో చాకచక్యంగా పాల్గొన్న భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్, భైంసా ఇన్స్పెక్టర్ గోపీనాథ్, కానిస్టేబుల్స్ జె.జయవంత్ రావు, ప్రమోద్, మాణిక్ రావ్,బాలాజీ, క్రాంతి లను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ప్రశంసించారు.

**నిందితుని వివరాలు**

1.సయ్యద్ ఆజమ్, ఒవైసీ నగర్, భైంసా

ఇది వరకే ఈ కేసులో 8 మంది సహ నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. వారి యొక్క వివరాలు%ౌలి

1. పులివెల్లి మణికంఠ, నిర్మల్
2. చలమంతుల శివ చారి, నిర్మల్
3. రెహమాన్, భైంసా
4. లక్కాల నరేష్ , నిర్మల్
5. కారేగం ప్రణయ్, నిర్మల్
6. చేని కళ్యాణ్, నిర్మల్
7. సయ్యద్ ఇర్ఫాన్, భైంసా
8. చిక్కాల వెంకటేష్, నిర్మల్.

# పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డి

## కలెక్టర్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్, ఆగస్టు 22 :**

మారుమూల, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి వెల్లడించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని పాల్ద గ్రామంలో పనుల జాతరలో భాగంగా 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శుక్రవారం కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే భూపతి రెడ్డి శంకుస్థాపన చేశారు. డిచ్ పల్లి మండలం ముల్లంగి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఒడ్డెన్న అనే రైతుకు మంజూరు చేసిన పశువుల కొట్టం నిర్మాణానికి కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాల్ద గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలతో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు, డ్రైనేజీలు, సోక్ పిట్స్, అంగన్వాడి భవనాలు, పశువుల కొట్టాలు, కోళ్ల ఫారాలు, గొర్రెల షెడ్లు వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఒక్క నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోనే 33 అంగన్వాడి భవనాలను ఏకకాలంలో చేపట్టడం జరుగుతోందని వివరించారు. పేదల సంక్షేమం, పల్లెల అభివృద్దే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి సకాలంలో బిల్లులు మంజూరు చేస్తున్నామని అన్నారు. బిల్లుల కోసం ఎవరు కూడా మధ్యవర్తులను ఆశ్రయించకూడదని, పైరవీలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం నేరుగా లబ్దిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తోందని అన్నారు. గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కూడా అర్హులకు కేటాయిస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారత దిశగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నారని, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, సోలార్ విద్యుత్ యూనిట్లు, క్యాంటీన్ లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, మహిళా మార్ట్ లు తదితర వాటిని కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రైతు భరోసా, రైతు బీమా, కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలు, ఎరువులు, విత్తనాల పంపిణీ చేస్తున్నామని అన్నారు. సమాజంలో నిరుపేదలు కూడా గౌరవప్రదమైన జీవనాలు వెళ్ళదీయాలని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలువాలని కోరారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఆయా వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక నూతన కార్యక్రమాలు, పథకాలను అమలు చేస్తోందని అన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూభారతి కొత్త చట్టం రూపొందించి విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించడం





జరిగిందని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేపడుతూ పరిష్కరించడం జరుగుతోందన్నారు. కొత్తగా రూపొందించిన భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థతో పాటు సాదా బైనామా, పీ.ఓ.టీ భూములకు సంబంధించిన సమస్యలను సైతం పరిష్కరించేలా మార్గదర్శకాలను చేర్చిందని తెలిపారు. హైకోర్టు వెలువరించే ఉత్తర్వులకు అనుగుణంగా ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద ఇల్లు మంజూరైన లబ్దిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు. లబ్దిదారులైన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కోసం సెర్ప్, మెప్మాల ద్వారా రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు చేశామని వివరించారు. కాగా, లబ్దిదారులు అనవసర ఆడంబరాలకు పోయి గృహ నిర్మాణం వ్యయాన్ని పెంచుకుని అప్పుల ఊబిలో కూరుకుపోకూడదని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రానున్న వారం పది రోజులలో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనుల జాతరలో భాగంగా గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను విరివిగా చేపడుతూ, గ్రామాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమాలలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీరాజ్ అధికారి శంకర్, స్థానిక అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం.. సంక్షేమం ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## : ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్

**సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో**

ప్రజల కోసం గాంధీభవన్ లో ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎండిసి చైర్మన్ ఈరవత్రి అనిల్ స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కారం కోసం ప్రజా భవన్ లో ప్రజావాణి, గాంధీ భవన్ ముఖాముఖి, మంత్రుల కార్యాలయాలకు వెళ్లి చెప్పుకుంటున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఈ పరిస్థితి లేదు. గాంధీ భవన్ లో జరిగే ముఖా ముఖి కార్యక్రమం ద్వారా ప్రజలు, కార్యకర్తలు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. వచ్చిన అన్ని వినతులు తీసుకుంటున్నాం, అందరి సమస్యలకు పరిష్కార మార్గాలు చూపుతాం అని పేర్కొన్నారు.



# ఛలో సెక్రటేరియట్ తెలంగాణ బచావో

## గోదావరి అంజిరెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

తెలంగాణ బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శుక్రవారం సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి ని సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి ని పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా గోదావరి ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీల హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని అన్నారు గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో చిన్న వర్షాలకే డ్రైనేజీ వ్యవస్థ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మొద్దు నిద్రలో ఉన్న రేవంత్ సర్కార్ ప్రజలను మోసం చేస్తున్నా తీరు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు యావత్ తెలంగాణ ప్రజలను నమ్మించి బూటకపు మాటలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి కి ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికలలో గుణపాఠం చెప్పాడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ ఛలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో ఇంటి వద్దే హౌస్ అరెస్ట్ చేయడం అన్యాయం అని అన్నారు తెలంగాణా లో ప్రజలకు నిరసన తెలిపె హక్కు కూడా లేకుండా అయ్యిందని అన్నారు



# విద్యాభిమానికి సన్మానం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం బీసీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో కొండాపూర్ వాస్తవ్యులు డా.చిగురు ఆది మల్లన్ బాబా (పిహెచ్డి శాస్త్రవేత్త) ను శాలువాతో ఘనంగా సన్మానించారు. మండలంలో టెన్త్ టాపర్లకు సిల్వర్ మెడల్స్ ఇవ్వడాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేతలు బండారి మల్లేశం, కాలేరు రాజన్న, అంజగౌడ్, నాగేశ్వర్, బీసీ నాయకులు ఈడుగురాళ్ల సురేష్ గౌడ్, చిగురు వెంకన్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి.. రాజ్ బహదూర్ విగ్రహానికి నివాళులు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా**

రాయపేట గ్రామంలో శుక్రవారం దేవరకథ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, రాజ్ బహదూర్ వెంకట్రామిరెడ్డి జయంతి వేడుకల్లో భాగంగా ఆయన విగ్రహానికి పూలమాల సమర్పించి, నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.



# బాల్కొండ ఆదర్శ పాఠశాలలో వేతనాల కోసం నిరసన

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

తెలంగాణ ఆదర్శ పాఠశాలలో గంటల ప్రతిపాదికన తరగతులు నిర్వహిస్తున్న అధ్యాపకులకు గత ఏప్రిల్ నెల నుండి వేతనాలు అందక, రాష్ట్రవ్యాప్తంగా 1200 మంది ఎస్బిటిస్ లు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లుగా, తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని అ అధ్యాపకులు విజ్ఞప్తి చేశారు. గెస్ట్ ఫ్యాకల్టీ కి ప్రకటించిన 42 వేల వేతనము ఎస్ బి టి సి లకు కూడా వర్తింపజేయాలని, పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని పేర్కొంటూ శుక్రవారం బాల్కొండ మోడల్ స్కూల్లో నిరసన వ్యక్తం చేశారు.



# పనుల జాతర..

## అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం.. భూమి పూజా

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణమైన లబ్ధిదారు నామం నరేష్ కోళ్ల ఫారాన్ని ప్రారంభించారు. మండలంలోని 10 గ్రామాల్లో చేపట్టనున్న పశువుల షెడ్లు, వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎంపీఓ గంగా మోహన్, పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్, ఏపీవో ఇందిరా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, సాంకేతిక సహాయకుడు రవీందర్, ఉపాధ్యక్షులు విక్కీ, కుందార శ్రీను, మొహమ్మద్ యునుస్, పద్మారావు, కుందార శ్రీను, షేక్ వహాబ్, మేక నాగేష్, గోపూశన్న డి సాయన్న, మొహమ్మద్ అన్వర్, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాలో ఘనంగా పొలాల అమావాస్య పండుగ సంబరాలు

## బసవన్నలను అందంగా అలంకరించిన రైతులు

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

జిల్లా ఆదిలాబాద్ లో పొలాల అమావాస్య పండుగను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా రైతులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయాన్నే బసవన్నలను మేతకు తీసుకువెళ్లి శుభ్రంగా కడిగి కొమ్ములకు రంగులు వేసి అందంగా అలంకరించి సాయంత్రం గ్రామస్తులు వారి వారి బసవన్నలను డప్పుల వాయిద్యాలతో హనుమాన్ ఆలయం దగ్గరికి తీసుకొని వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి,ఇంటికి తీసుకువెళ్లి,హారతులు ఇచ్చి ఇంట్లో తయారుచేసిన పిండి వంటలతో నైవేద్యాలను బసవన్నలకు తినిపిస్తారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని తమకోసం ఆరుగాలం కష్టపడే బసవన్నలను పూజించారు. అనంతరం రైతులు తమ ఉపవాసాలు ముగిస్తారు. పొలాల అమావాస్యతో శ్రావణమాసం ముగుస్తుంది.



# ఘనంగా రాజు బహదూర్ జయంతి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా

కొత్తకోట పట్టణంలో శుక్రవారం రెడ్డి సేవా సమితి అధ్వర్యంలో రాజ్ బహదూర్ వెంకట్రాంరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని రాయినిపేటలో జన్మించిన సంఘ సంస్కర్త రాజ బహదూర్ వెంకట్రాంరెడ్డి ఈ గడ్డపై పుట్టడం ఎంతో పుణ్యమని, స్వాతంత్రం రాకముందు పేద విద్యార్థులకు హాస్టల్ నిర్మించారని, నిరుపేదల కుటుంబాలను ఆదుకున్నారని కొనియాడారు.



# బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని ఈనెల 27వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు శుక్రవారం పటాన్చెరులోని ఎమ్మెల్యే నివాసంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు వంటశాల తో పాటు రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు వినాయక చవితి సందర్భంగా 27వ తేదీ రోజు మహాగణపతికి ప్రత్యేక పూజలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ ఆరవ తేదీన జాతర లడ్డు వేలం పాట రథోత్సవంతో ముగుస్తాయని తెలిపారు



భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి వెంకన్న అర్చకులు ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు

# వినాయక చవితి తర్వాత రోడ్ విస్తరణ పనులు

## గుంతలలో వైట్ మిక్స్ వేయండి

## కార్పొరేటర్ పుష్పానగేష్

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ లో నూతనంగా వేసిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల రోడ్ లన్ని గుంతల మయంగా మారిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారని తెలిసి శుక్రవారం జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ జలమండలి సానిటేషన్ సిబ్బందితో కలిసి స్థానిక కాలనీ అధ్యక్షులు శేష రెడ్డి కాలనీ కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులతో కలిసి సమస్య ఉన్న రోడ్ లో పర్యటించి డ్రైనేజీ లైన్ వేసిన తర్వాత రోడ్డులు గుంతలుగా మారాయి కనుక వెంటనే జలమండలి విభాగం ద్వారా గుంతలలో వైట్ మిక్స్ వెయ్యాలని జలమండలి డిజిఎం శివకృష్ణ తో ఫోన్ మాట్లాడి సాయంత్రం లోపు సమస్య పరిష్కారానికి కృషి చేయాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆదేశించారు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ద్వారా సీసీ రోడ్ కొరకు ప్రతిపాదన చెయ్యాలని ఆదేశించిన కార్పొరేటర్ వినాయకచవితి అనంతరం రోడ్ పనులు కొరకు నిధులు మంజూరు చేయించి రోడ్ విస్తరణ చేసి రోడ్ పనులు ప్రారంభిస్తాం అని కార్పొరేటర్ దంపతులు హామీ ఇచ్చారు రాజేష్ ఎస్ఎస్ కేశవులు నర్సింహా చారి సాంభశివరావు శేఖర్ పాండు రంగ చారి జ్యోతి పవన్ నర్సి రెడ్డి కిషోర్ శ్రీహరి పెద్దఎత్తున మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



# కున్సీ పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభించిన మండల విద్యాధికారి నిజాముద్దీన్

సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా

మండలం లోని కున్సీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పఠనం పై ఆసక్తి పెంచేలా శుక్రవారం మండల విద్యాధికారి నిజాముద్దీన్ ప్రధానోపాధ్యాయుడు నల్లే శివరాజ్ కలిసి పాఠశాల గ్రంథాలయాన్ని ప్రారంభించి,ఉపాధ్యాయులను అభినందించారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులు రోజు వారీగా క్రమం తప్పకుండ గ్రంథాలయ పీరియడ్ ను సక్రమంగా వినియోగించుకొని,ఇంతటి విశాలామైన గ్రంథాలయంలో ఆసక్తి తో చదువుకోవాలని అన్నారు. అలాగే పాఠశాలలో ఉపాధ్యాయురాలు అమృత భోదిస్తున్న ఆంగ్లం సబ్జెక్టు ను పరిశీలించి, కొంత మంది విద్యార్థులను చదివించారు. పాఠశాలలో పలు రకాల రికార్డలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నల్లే శివరాజ్, ఉపాధ్యాయులు అనిత, అశోక్, అమృత, మాధవి, ప్రియాంక, సుప్రజ, విద్యార్థులు పాల్గొన్నారు.



# రోగి సహాయకురాలిపై మరో రోగి దాడి

సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :

ఆదిలాబాద్ పట్టణంలోని గజానంద్ ఆసుపత్రిలో రోగి సహాయకురాలిపై మరో రోగి దాడి చేసిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆదిలాబాద్ పట్టణంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన తస్లీమ్ బేగం (50) తన కుమార్తెకు అస్వస్థతగా ఉండడంతో పట్టణంలోని గజానంద్ ఆసుపత్రిలో చేర్పించారు. శుక్రవారం ఉదయం ఆమె వార్డులో ఫోన్లో మాట్లాడుతుండగా అదే వార్డులో చికిత్స పొందుతున్న రైల్వే ఉద్యోగి విజయ్ తస్లీమ్ బేగం పై రాడ్డు తో దాడి చేశాడు. దీంతో ఆమె తలకు తీవ్రగాయమైంది. వెంటనే ఆసుపత్రి వారు బాధితురాలికి చికిత్సలు అందించారు. కాగా దాడి చేసిన నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ విషయమై బాధితురాలి బంధువులు ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. టూ టౌన్ సీఐ విచారణ చేస్తున్నట్లు తెలిపారు.




# బీఎస్పీ పార్టీ నూతన మండల కమిటీ ఎన్నిక



## అధ్యక్షుడిగా మారెప్ప, ప్రధాన కార్యదర్శి బోయ రవి

సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణపేట జిల్లా

బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం మక్తల్ అసెంబ్లీ అధ్యక్షుడు కెవి నరసింహ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని శ్రీ క్షీరా లింగేశ్వర స్వామి మఠం లో శుక్రవారం కృష్ణ మండల బీఎస్పీ పార్టీ నూతన అధ్యక్షున్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా చేగుంట మారెప్ప, ఉపాధ్యక్షుడు కావలి తిరుపతి, కార్యదర్శి జి రవి,ప్రధాన కార్యదర్శి బోయ రవి, కోశాధికారి చేగుంట బసవరాజ్, సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్ లను ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేశారు. అధ్యక్షుడు మారెప్ప మాట్లాడుతూ బహుజనుల కోసం బహుజనుల తరపున ఉండి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ పట్టణ అధ్యక్షులు లక్ష్మన్ మక్తల్ మండల అధ్యక్షులు జె. భేమేష్,హిందూపూర్ అనిల్, మహాదేవ్,అశోక్,అంజి, వెంకటేష్, అసెంబ్లీ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ మండలం జలాల్పూర్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, ఇద్దరి బాధితులకు 43 వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ చెక్కుల మంజూరుకు చొరవ తీసుకున్న నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు మోహన్ రెడ్డి, గంగారెడ్డి, సంజీవ్, కుంట శేఖర్, రంజిత్ దేవేందర్ పాల్గొన్నారు.



# డికెకు సిఎం పదవి దక్కేనా?

## -నివురుగప్పిన నిప్పులా అసంతృప్తి-అంతుచిక్కని కాంగ్రెస్ తీరు

**బెంగళూరు,ఆగస్ట్22(సమయజ్యోతి):**

కర్ణాటకలో 'సీఎం మార్పు' అంశంపై పార్టీలో అంతర్గత కలహాలు కొన సాగుతున్నాయి. డికె శివకుమా÷- నివు రుగప్పిన నిప్పులా తన కోరికణను అణచి వేసుకుని పైకి సౌమ్యుడిలా కనిపి స్తున్నారు. తను పోరాటం చేసి అధికారం లోకి తీసుకుని వస్తే సిఎం పీఠం దక్కడం లేదన్న బాధలో కుమిలిపోతున్నారు. మరోవైపు ఐదేళ్లు తనే సిఎంనని సిద్ద రామయ్య భీష్మించుకున్నారు. ఐదేళ్లూ తానే ముఖ్యమంత్రినని ఓవైపు సిద్ధరామయ్య నొక్కి చెబుతున్నా.. అటు ఉప ముఖ్య మంత్రి డీకే శివకుమార్.. తన చేతుల్లో ఏమీ లేదంటూనే 'ఆశ పడటంలో తప్పు లేదు కదా' అనే సంకేతాలిస్తున్నారు. అయితే సీఎం మార్పునకు పార్టీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో శివకుమార్ అసంతృప్తితో ఉన్నట్లు- తెలుస్తోంది. తాను కూడా ఎప్పటికై-నా ముఖ్యమంత్రి పదవిని స్వీకరిస్తానని పలుమార్లు బహిరంగంగానే చెప్పిన డీకే.. తన వ్యాఖ్యల ద్వారా ఆ పీఠంపై తనకున్న ఆశను వెలిబుచ్చుతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా డీకే వ్యవహరించిన తీరు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో శివకుమార్ తన రాజకీయ జీవితం గురించి మాట్లాడుతూ.. ఆరెస్సెస్‌తో తనకున్న సంబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆరెస్సెస్ గీతమైన 'నమస్తే సదా వత్సలే'ను ఆయన పాడడంతో భాజపా నాయకులంతా చిరునవ్వులు చిందిస్తూ, బల్లలపై చప్పట్లు- చరుస్తూ.. నినాదాలు చేశారు. ఈ వీడియో సోషల్ మీడియా లో వైరల్‌గా మారడంతో అసెంబ్లీలో శివకుమార్ ప్రవర్తనపై నెట్టింట మరోమారు చర్చ మొదలైంది. తనకు సీఎం పీఠం ఇవ్వకపోతే భాజపాలో చేరే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీని, సిద్ధరామయ్యను బెదిరించేందుకే ఆయన ఈవిధంగా చేసి ఉంటారని పలువురు నెటిజన్లు చర్చించు కుంటున్నారు. ఇటీవల స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాని మోదీ ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తప్పుపట్టిన నేపథ్యంలో



శివకుమార్ పరోక్షంగా ఆయనకు పార్టీ మార్పు గురించి హెచ్చరికలు చేసి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు- పదవిలో కొనసాగేలా ఓ అంగీకారానికి వచ్చారన్న వార్తలూ వచ్చాయి. పలు కేసుల్లో సిద్ధరామయ్య పేరు బయటకు రావడంతో సీఎంగా ఆయనను తొలగించాలన్న డిమాండ్లు తెరపైకి వస్తున్నాయి.

# ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

## బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన
## ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం

**న్యూఢిల్లీ,ఆగస్ట్22(సమయజ్యోతి):**

బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్‌ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇరశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్‌ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్‌ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించింది.

# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

## -భద్రతా సిబ్బంద కళ్లుగప్పి గోడదూకిన ఆగంతకుడు-వెంటనే అప్రమత్తం అయిన పట్టుకున్న సిబ్బంది

**న్యూఢిల్లీ,ఆగస్ట్22(సమయజ్యోతి):**

పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాలరీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

# ఢిల్లీలో నకిలీ సిబిఐ అధికారుల హల్‌చల్

## -రూ.2.5 కోట్లు దోచుకున్న ముఠా
## -ఓ మహిళ సహా ఇద్దరి అరెస్ట్

**న్యూఢిల్లీ,ఆగస్ట్22(సమయజ్యోతి):**

దేశ రాజధాని ఢిల్లీలో నకిలీ సీబీఐ అధికారుల చేతివాటం కలకలం సృష్టించింది. సీబీఐ అధికారులుగా నటిస్తూ ఒక ముఠా ఏకంగా రూ.2.5 కోట్లు దోచుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తులో భాగంగా కేసుతో సంబంధం ఉన్న ఒక మహిళతో సహా ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.కోటికి పైగా నగదును స్వాధీనం చేసుకున్నట్లు- పోలీసులు తెలిపారు. ఈ ఘటన తూర్పు ఢిల్లీలోని వివేక్ విహార్ ప్రాంతంలో వెలుగుచూసింది. ఘజియాబాద్లోని ఇందిరాపురం సమీపంలో నివస్తున్న వ్యాపారస్థుడు మన్మైత్‌ను పలువురు నకిలీ సీబీఐ అధికారులు టార్గెట్ చేసి అతని కార్యాలయంలో నుంచి దాదాపు రూ.2.5 కోట్ల దోచుకెళ్లారు. ఆగస్టు 19న మన్మైత్ తన స్నేహితుడు రవిశంకర్‌ను తన ఆఫీస్ నుంచి రూ.1.10 కోట్లు- తన ఇంటికి తీసుకురావాలని చెప్పాడు. దీంతో రవిశంకర్ నగదు బ్యాగుతో బయటకు రాగానే, నలుగురు వ్యక్తులు రెండు కార్లలో వచ్చారు. వారిలో ఒక మహిళ కూడా ఉంది. వచ్చిన వాళ్లు తమను తాము సీబీఐ అధికారులమని పరిచయం చేసుకొని రవిశంకర్‌పై దాడి చేసి, డబ్బు బ్యాగును లాక్కున్నారు. తర్వాత ఆయను బలవంతంగా ఆఫీసు లోపలికి తీసుకెళ్లి, అక్కడ ఉన్న మన్రోత్ ఉద్యోగి దీపక్ మహేశ్వరిని కొట్టారు. అనంతరం వారు ఆఫీసులో ఉంచిన మిగిలిన నగదును కూడా తమతో తీసుకెళ్లారు. ఈక్రమంలో ముఠా సభ్యులు వారిద్దరిని కూడా వారితో బందీలుగా తీసుకెళ్లారు. అనంతరం చింతామణి అండర్పాస్ దగ్గర రవిశంకర్‌ను, నిగంబోధ్ ఘాట్ దగ్గర మహేశ్వరిని వదిలి వెళ్లారు. విషయం తెలుసుకొని మన్మైత్ వివేక్ విహార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు- తెలిపారు. డీసీపీ ప్రశాంత్ గౌతమ్ మాట్లాడుతూ.. సంఘటన స్థలం, చుట్టు-పక్కల ప్రాంతంలోని సీసీటీ-వీ ఫుటేజ్‌లను పరిశీలించగా, నిందితులు వాడిన వాహనాలు ఢిల్లీలోని సాకేత్లో ఉన్న ఒక ఎన్జీఓ పేరుతో అద్దెకు తీసుకున్నట్లు- తేలిందన్నారు. ఈక్రమంలో ఫరీదాబాద్ నుంచి ఇద్దరు అనుమానితులను అరెస్టు చేశామన్నారు. వారిలో ఒకరు అస్సాంకు చెందిన పపోరి బారువా (31) అనే మహిళ కాగా, మరోకరు తుగ్లకాబాద్‌కు చెందిన దీపక్(32)గా గుర్తించినట్లు- తెలిపారు. ఈ మహిళ ఒక ఎన్జీఓకు కార్యదర్శిగా పని చేస్తుందని, నిందితుల నుంచి రూ.1.08 కోట్లు- స్వాధీనం చేసుకున్నట్లు- తెలిపారు. మిగిలిన వారిని కూడా గుర్తించామని, అతి త్వరలో వారిని కూడా అరెస్టు చేస్తామన్నారు.

# గోదావరికి తగ్గిన వరద ఉధృతి

## -భద్రాచలం వద్ద నెమ్మదించిన గోదావరి-కృష్ణానదికి కొనసాగుతున్న ప్రవాహం

**హైదరాబాద్,ఆగస్ట్22(సమయజ్యోతి):**

ఎగువన కురిసిన భారీ వర్షాలు, వస్తున్న వరదతో ఉగ్రరూపం దాల్చిన గోదావరి క్రమంగా తగ్గుముఖం పడుతోంది. గురువారం రాత్రి 8 గంటలకు భద్రాచలం వద్ద నీటిమట్టం 51.9 అడుగులు ఉండగా వరద ప్రవాహం 13.66 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. రాత్రి 11 గంటలకు నీటిమట్టం తగ్గుముఖం పట్టి 51.4 అడుగులకు చేరింది. బుధవారం అర్ధరాత్రి 12 గంటలకు 48.6 అడుగులు ఉండగా గురువారం తెల్లవారుజామున 3 గంటలకు 49.5 అడుగులకు పెరిగింది. ఉదయం 6 గంటలకు 50.3, 9 గంటలకు 50.9, మధ్యాహ్నం 12 గంటలకు 51.4, 3 గంటలకు 51.9 అడుగులకు చేరింది. 5 గంటల పాటు- అదేస్థాయిలో నిలకడగా కొనసాగింది. రాత్రి 9 గంటలకు 51.7, 10 గంటలకు 51.5, 11 గంటలకు 51.4 అడుగులకు తగ్గింది. శుక్రవారం తెల్లవారుజాముకల్లా ఈ ప్రవాహం మరింత తగ్గినట్లుగా అధికారులు అంచనా వేస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగు తోంది. గురువారం దుమ్ముగూడెం (సీతమ్మసాగర్)కు 13.23 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరింది. సమ్మక్క సాగర్ (తుపాకులగూడెం) బ్యారేజీకి 8.26 లక్షలు, మేడిగడ్డకు 7.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో రాగా.. వచ్చింది వచ్చినట్లే దిగువకు వదిలిపెట్టారు. గోదావరి ఉధృతితో తెలంగాణ-ఏపీ సరిహద్దులోని అల్లూరి జిల్లా యటపాక మండలం రాయనిపేట వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరింది. ముందు జాగ్రత్తగా వాహనాల రాకపోకలను నిలిపివేశారు. భద్రాచలం-చర్ల మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి ఉగ్రరూపంతో ఏపీలోని ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రెండు మండలాల్లో లోతట్టు- ప్రాంతాలు, రహదారులపైకి వరద చేరుకోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. శబరి నది ఉధృతి కారణంగా వేలేరుపాడు మండలంలోకి వరద అంతకంతకు పెరుగుతూనే ఉంది. భద్రాచలం నుంచి దిగువకు 13.60 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుండటంతో వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లోని గ్రామాలను వరద చుట్టుముట్టింది. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా, భీమా, తుంగభద్ర నదులకు వరద పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు 5.40 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు అధికారులు పది గేట్లు- ఎత్తి 4.20 లక్షల క్యూసెక్కులను నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 4.32 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. 26 క్రస్ట్ గేట్ల నుంచి 3.81 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రాల్లో జోరుగా ఉత్పత్తి జరుగుతోంది. జూరాల, సుంకేసుల నుంచి పెరుగుతూనే ఉంది. జలాశయం ఇన్‌ఫ్లో 5,40,756 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 5,16,493 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు, ఎడమగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు- విద్యుత్ కేంద్రం నుంచి 29,648 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్ల ద్వారా 4,21,530 క్యూసెక్కుల నీరు నాగార్జునసాగర్‌కు విడుదల అవుతోంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 882.10 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటి నిల్వ 199.73 టీ-ఎంసీలుగా కొనసాగుతోంది. శ్రీశైలం నుంచి భారీగా నీరు విడుదలవు తుండటంతో దిగువన ఉన్న నాగార్జున సాగర్ జలాశయానికి వరదనీరు పోటెత్తుతోంది. సాగర్‌కు 4.45 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో వస్తుండగా.. 26 గేట్లు- ఎత్తి..4.18 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 10 అడుగల మేర, నాలుగు గేట్లను 13 అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. స్పిల్‌వే ద్వారా 3.67 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల అవుతోంది. కుడి కాల్వకు 9,019 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 6,401 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 583.20 అడుగుల నీటి మట్టం ఉంది. సాగర్ పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 292.24 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# సూర్యాపేటలో సుపారీ గ్యాంగ్ కలకలం

## మర్డర్ నుంచి తప్పించుకున్న ముగ్గురు

**సూర్యాపేట,ఆగస్ట్22(సమయజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో మరోసారి సుపారీ మర్డర్ యత్నం బయటపడడంతో స్థానికంగా కలకలం చెలరేగింది. సమాచారం ప్రకారం, ఓ బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురిని లక్ష్యంగా చేసుకుని ఒక సుపారీ గ్యాంగ్ కారులో వెంబడించింది. అప్రమత్తమైన వారు వెంటనే బైక్ దిగి సమీపంలోని వైన్స్‌లోకి పరుగెత్తడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. వైన్స్‌లో ఉన్న స్థానికులు గ్యాంగ్‌పై దాడికి దిగగా, పరిస్థితి చేజారిపోతుందనుకున్న వారు తాము వచ్చిన కారులో అక్కడి నుంచి పరారయ్యారు. ఈ సంఘటనతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఇక, ఇదే ప్రాంతంలో రెండు నెలల క్రితం కూడా ఇలాంటి సుపారీ మర్డర్ యత్నం జరిగినట్లు- స్థానికులు గుర్తుచేస్తున్నారు. అప్పటి నుంచి పెద్దగా శాంతించని ఈ పరిణామాలు మళ్లీ చోటు-చేసుకోవడంతో ఇక్కడ సుపారీ గ్యాంగ్‌ల దాడులు పెరుగుతున్నాయా?' అనే సందేహం కలుగుతోంది. వరుసగా ఇలాంటి ఘటనలు జరగడం వల్ల సూర్యాపేటలో భయాందోళనలు మరింత పెరిగాయి.

# చిమ్మ చీకట్లో విశ్వనగరం

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,ఆగస్ట్22(సమయజ్యోతి):**

విద్యుత్ సరఫరా గురించి గొప్పలు చెబుతున్న ప్రభుత్వం వీధి లైట్లు వెలగని నగరం దేశంలో ఏదైనా ఉందంటే అది హైదరాబాదేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చీకటి పడితే వీధిలైట్లు- వెలగక దయనీయమైన పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కడ ఉందో అక్కడే వెలుగులా అని విమర్శించారు. ప్రభుత్వం రియల్ హైదరాబాద్ వదిలేసి.. రియల్ ఎస్టేట్ హైదరాబాద్ చుట్టూ తిరుగుతోందని ధ్వజమెత్తారు. నాడు కేసీఆర్ విశ్వనగరం అన్నారు.. రేవంత్‌రెడ్డి అంతకన్నా మహా విశ్వనగరం అంటున్నారని ఎద్దేవా చేశారు. చిమ్మ చీకట్లు- అలముకోవడం మహానగరమా? అని ప్రశ్నించారు. మౌలిక వసతుల్లేక నగర ప్రజలు అల్లాడుతున్నారని, ఎక్కడ చూసినా డ్రైనేజీ ఓవర్ ఎ÷-లో అవుతోందన్నారు. హౌస్ అరెస్టులు చేసేంత భయం ప్రభుత్వానికి ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని, పార్టీ నేతలను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. అరెస్ట్‌లకు భయపడేది లేదని, అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

# కావేరీ-గోదావరిల అనుసంధానం

# బనకచర్లపై చర్చ రాలేదన్న రాహుల్ బొజ్జా

**హైదరాబాద్,ఆగస్ట్22(సమయజ్యోతి):**

గోదావరి- కావేరి నదుల అనుసంధానంపై ఎన్‌డబ్ల్యూడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన సంప్రదింపుల భేటీ- ముగిసింది. మరోమారు సమావేశం నిర్వహిస్తామని సీడబ్ల్యూసీ ఛైర్మన్ అతుల్ జైన్ వెల్లడించారు. నదుల అనుసంధానంపై రాష్ట్ర అభిప్రాయాలు వివరించినట్లు- తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా పేర్కొన్నారు. తెలంగాణ నుంచి వెళ్తున్న నీటిలో సగం అంటే.. 74 టీఎంసీలు కోరినట్లు- తెలిపారు. ఏపీ నాలుగు ఇంట్రా లింక్‌లను ప్రతిపాదించింది. తెలంగాణ సమ్మతి లేకుండా ఇంట్రా లింకులు ఆమోదించవద్దని కోరాం. బనకచర్ల లింక్ అంశం అంతగా చర్చకు రాలేదు. ఈ ప్రాజెక్టుపై రాష్ట్ర అభిప్రాయాలను గతంలోనే చెప్పామని రాహుల్ బొజ్జా వివరించారు.

# హైకోర్టులో కెసిఆర్, హరీష్‌లకు చుక్కెదురు

## -పిసి ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ-అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం

## -హైకోర్టుకు వివరించి ప్రభుత్వం-విచారణ నాలుగు వారాలకు వాయిదా

**హైదరాబాద్,ఆగస్ట్22(సమయజ్యోతి):**

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టి వేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదకను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటా మన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరపు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని



తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు-ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పాడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# కెసిఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులే

## -కెటిఆర్‌కు రాజకీయంగా మెచెర్టీ లేదు-మీడియా సమావేశంలో జగ్గారెడ్డి విమర్శలు

**హైదరాబాద్,ఆగస్ట్22(సమయజ్యోతి):**

కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ రాలేదని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి మరోసారి మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పదేళ్లు మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి రాజకీయంగా మెచ్యూరిటీ- రాలేదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ దీక్ష.. కాంగ్రెస్ పార్టీ చేసిన డిజైన్ అని అభివర్ణించారు. కేసీఆర్ జాక్‌పాట్ కొట్టాడు. కానీ మా వాళ్ళు కొట్ట లేక పోయారన్నారు. అన్నం లేకుండా కేసీఆర్ ఉండగలడా? అంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన కేటీ-ఆర్ నోరు జారుతున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమయంలో కేటీఆర్ అమ్మమ్మ, తాతయ్య ఉండి ఉంటే.. అతడి చెంపపై కొట్టేవారన్నారు. కేసీఆర్ కుటుంబమంతా డ్రామా ఆర్టిస్టులని ఎద్దేవా చేశారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిజ్ఞానం కేటీ-ఆర్‌కి ఉందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటు-ంబానికి క్యారెక్టర్ లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వక పోతే మీరెవరో ప్రజలకు కూడా తెలియక పోయేదని వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నీకు చిల్లర పార్టీ అయిందా? అంటూ కేటీ-ఆర్‌పై నిప్పులు చెరిగారు. నీ కుటు-ంబమంతా.. సోనియా గాంధీ ఇంటికి వెళ్లినప్పుడు చిల్లర పార్టీ అనిపించ లేదా? అంటూ కేటీఆర్‌కు ఈ సందర్భంగా జగ్గారెడ్డి చురకలం టించారు. కేసీఆర్ కుటుంబం.. రాజకీయంగా వెలుగు తుందంటే అందుకు కారణం కాంగ్రెస్ పార్టీనే అని ఆయన వివరించారు. కాంగ్రెస్ వల్లే తెలంగాణ వచ్చిందని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్నికేటీ -ఆర్ అప్పుడే మర్చిపోయాడా? అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ రాజకీయ పాఠాలు నేర్చుకున్నది కాంగ్రెస్ పార్టీ నుంచే కదా అని ఆయన వివరించారు.




కాంగ్రెస్ థర్డ్ క్లాస్ అయితే మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాస్ అయినట్టేనంటూ కేటీ-ఆర్ తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రను కేసీఆర్‌ను అడిగి తెలుసు కోవాలంటూ కేటీ-ఆర్‌కు ఈ సందర్భంగా సూచించారు. తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సింది పోయి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తారా? అవకాశవాద రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తున్నా యంటూ ఈ సందర్భంగా కేసీఆర్, కేటీ-ఆర్ వైఖరులను టీ-పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఎండగట్టారు.

# యూరియా కొరత పేరిట చెప్పుల రాజకీయం

## -కావాలనే రైతులను బజారుకీడుస్తున్నారు-కేంద్రం నుంచి యూరియా సరఫరాలో కొంత ఆలస్యం

## -మెదక్ ఎంపి రఘునందన్ రావు వెల్లడి

**సిద్దిపేట,ఆగస్ట్22(సమయజ్యోతి):**

ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేటలో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు



సూచించారు. ఇక ప్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు- కేటాయించారని వివరించారు. కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

# సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

## దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు

## బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ

**హైదరాబాద్,ఆగస్ట్22(సమయజ్యోతి):**

నగరాన్ని కలచివేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. 12 ఏళ్ల బాలికను హత్య చేసిన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు అనుమానితులపై దృష్టి సారించగా, సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు- విచారణలో వెల్లడైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సహస్ర హత్య వెనుక ఉన్న నిజం వెలుగులోకి రావడంతో, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనతో కూకట్‌పల్లి ప్రాంతం తీవ్ర కలకలం రేపింది. చిన్నారి హత్యకు కారణమైన నిందితుడు ఒక స్కూల్ విద్యార్థి కావడం స్థానికులను మరింత షాక్‌కు గురి చేసింది. ప్రస్తుతం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి

## పుట్టినరోజు నాడే బాలుడు తండ్రికి కొరివి పెట్టాడు

## ఈ ఘటన తనను ఎంతో కలచి వేసింది

## కేబుల్ వైర్ల తొలగింపు విచారణలో జస్టిస్ బీమపాక

**హైదరాబాద్,ఆగస్ట్22(సమయజ్యోతి):**

పుట్టిన రోజు నాడే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడు ఘటనపై జస్టిస్ నగేష్ బీమాపాక ఉద్వేగ భరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన తొమ్మిదేళ్ల బాలుడు తలకొరివి పెట్టడం తనను తీవ్రంగా కలచి వేసిందని జస్టిస్ నగేష్ భావోద్వేగానికి గురయ్యారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపుకుంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులు ఎవరని జస్టిస్ నగేష్ బీమాపాక ప్రశ్నించారు. ఈ ఘటనతో ప్రతి హృదయం పగిలిపోయిందని.. అందరం బాధ్యులమేనని జస్టిస్ నగేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో సమాజం సిగ్గుతో తలదించుకోవాలని జస్టిస్ బీమాపాక నగేష్ చెప్పుకొచ్చారు. నెట్‌వర్క్ కేబుల్ వైర్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తర్వాత హైదరాబాద్‌లోని పలు ఏరియాల్లో కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు కట్ చేశారు. వైర్లకు తిరిగి కనెక్షన్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని ఎయిర్టెల్ సంస్థ కోరింది. అయితే, ఎయిర్టెల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. లైసెన్సు తీసుకున్న కేబుల్స్ తప్ప ఏవీ ఉంచవద్దని జస్టిస్ నగేష్ బీమాపాక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నాగేష్ బీమాపాక సీరియస్ అయ్యారు. రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనను ఈ సందర్భంగా జడ్జి ప్రస్తావించారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.

# గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ

## మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్22(సమయజ్యోతి):**

గౌరవెల్లి ప్రాజెక్టుకు భూసేకరణ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రాజెక్టులను పూర్తి చేయడం,రైతులకు న్యాయం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారంలో ఆయన పర్యటించారు. అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీర్లగడ్డ తండాలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలో భూసేకరణకు రూ.25 కోట్లు- కేటాయించి నట్లు చెప్పారు. ఎన్‌జీటీ కేసుకు సంబంధించి ప్రభుత్వం రూ.10 కోట్లు- చెల్లించిందని తెలిపారు. గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసి ఈ ప్రాంత రైతులకు నీరందిస్తామని పేర్కొన్నారు. రైతులను రెచ్చగొట్టేలా భారత రాష్ట్ర సమితి వ్యవహరిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలన్నారు.

# ఓట్ల తొలగింపులో రాజకీయ పార్టీల తీరుపై విస్మయం

## బూత్ స్థాయిలో ఓటర్లకు సాయం చేయాలని సుప్రీం సూచన

## ఓటు సవరణకు గడువు పెంచాలని ఇసికి ఆదేశం

**న్యూఢిల్లీ,ఆగస్ట్22(సమయజ్యోతి):**

బిహార్‌లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ వివాదంపై సుప్రీం కోర్టు విచారణ కొనసాగింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి బెంచ్ విచారణ చేపట్టింది. డిలీట్ చేసిన ఓటర్ పేర్లను సరిదిద్దే విషయంలో రాజకీయ పార్టీలు అచేతనంగా ఉండటంపై న్యాయస్థానం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. వీరు వెళ్లి సవరణలో పాల్గొనాలని సూచించింది. రాజకీయ పార్టీలు చొరవతో ముందుకు రావాలని కోరింది. అదే సమయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ ఫ్రెండ్లీగా ఉండాలని పునరుద్ఘాటించింది. డిలీట్ చేసిన పేర్ల విషయంలో ఆధార్ కార్డు లేదా.. ఏదైనా ఆమోదయోగ్య పత్రంతో పాటు చేసే ఆన్‌లైన్ సబ్మిషన్లను అనుమతిస్తాం అని న్యాయస్థానం పేర్కొంది. పేర్ల తొలగింపులపై భారీ సంఖ్యలో ప్రజల నుంచి స్పందన వస్తే దరఖాస్తు సమర్పణల తుది గడువును ఎందుకు పొడిగించకూడదని జస్టిస్ కాంత్ ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ ప్రక్రియలో బిహార్ రాజకీయ పార్టీలు కూడా భాగస్వాములై తమ బూత్ స్థాయి ఏజెంట్లతో ఓటర్లకు సాయం చేయాలని కోర్టు పేర్కొంది. సూచించిన 11 పత్రాలు లేదా ఆధార్ ఏదైన ఒక దానిని సమర్పించి.. పేరు తొలగింపుపై అభ్యంతరాలు తెలియజేస్తూ.. పేరు తిరిగి చేర్చాలనే దరఖాస్తు ఇవ్వాలని వెల్లడించింది. అదే సమయంలో రాజకీయ పార్టీల మధ్య వివాదాలకు ఓటర్లకు లంకె పెట్టకూడదని జస్టిస్ కాంత్ సూచించారు. ?బిహార్(ఇఠశస)లో ఓటరు జాబితాల ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్)లో తీవ్ర స్థాయిలో అవకతవకలు జరిగాయాంటూ దుమారం రేగింది. దీనిని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఇప్పటికే ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను కోర్టు ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని విపక్షాలు కొన్ని రోజులుగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో రాజకీయ పార్టీలో వెళ్లి ఓటు నమోదును పూర్తి చేయించాలని సూచించి

# ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి

## దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు

**రాజమహేంద్రవరం,ఆగస్ట్22(సమయజ్యోతి):**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరి ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉంది. తెల్లవారుజామున అధికారులు రెండో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. దీంతో పరివాహక ప్రజలను అప్రమత్తం చేశారు. స్కూళ్లకు కూడా పలు ప్రాంతాల్లో సెలవులు ఇచ్చారు. సముద్రంలోకి 13 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదల చేస్తున్నట్లు- హెడ్ వర్క్స్ ఈఈ జి. శ్రీనివాసరావు వెల్లడించారు. సాయంత్రానికి బ్యారేజీకి 14 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చే అవకాశమున్నట్లు- ఆయన తెలిపారు. ప్రస్తుతం ధవళేశ్వరం ఆనకట్ట వద్ద 14.10 అడుగుల నీటిమట్టం నమోదైంది. గోదావరి నదీపాయలు వశిష్ఠ, వైనతేయ, గౌతమి నదీపాయలు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. పి. గన్నవరం మండలంలోని నాలుగు లంక గ్రామాల ప్రజలు మరపడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. వరద ఉద్ధృతి దృష్ట్యా ఆయా గ్రామాల్లోని విద్యార్థులకు తహసీల్దార్ సెలవులు ప్రకటించారు. వరద ప్రవాహం కొనసాగే అవకాశం ఉండటంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

# పిఠాపురంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

## మహిళలకు చీరెలు పంపిణీ చేసిన నాగబాబు సతీమణి

**కాకినాడ,ఆగస్ట్22(సమయజ్యోతి):**

పిఠాపురం శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. పాదగయ పుణ్యక్షేత్రానికి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. ఎమ్మెల్సీ నాగబాబు సతీమణి పూజల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 10,000 మంది మహిళలకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చీరలు పంపారు. పూజా కార్యక్రమం అనంతరం మహిళలకు చీర, కుంకుమ కిట్లను పంపిణీ చేశారు.జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఈ పూజల్లో ఎమ్మెల్సీ నాగబాబు సతీమణి పద్మజ పాల్గొని వ్రతమాచరించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంపించిన చీరలు, పసుపు, కుంకుమ కిట్లను ఆమె పంపిణీ చేశారు.



# అమరావతిపై వైకాపా నేతలు దుష్ప్రచారం

## మానుకోకుంటే ప్రజలే ఛీ కొడతారు: నారాయణ

**అమరావతి,ఆగస్ట్22(సమయజ్యోతి):**

అమరావతిపై వైకాపా నేతలు దుష్ప్రచారం మానుకోవాలని మంత్రి నారాయణ సూచించారు. లేకుంటే ప్రజలు ఛీత్కరించుకుంటారని అన్నారు. కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా దుష్ప్రచారం చేశారని మంత్రి నారాయణ మండిపడ్డారు. రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును శుక్రవారం ఆయన పరిశీలించారు. వెస్ట్ బైపాస్ బ్రిడ్జి కింద వాగు.. ప్రవాహానికి 25 అడుగుల లోతులో ఉండాలని అయితే, పూర్తిగా మట్టితో నిండిపోవడంతో నీళ్లు వెనక్కి వచ్చాయని చెప్పారు. అధికారులు స్పందించి రోడ్డుకు గండికొట్టి నీటిని బయటకు పంపించారని చెప్పారు. నిజాలు తెలుసుకోకుండా పనిగట్టుకొని దుష్ప్రచారం చేయడం సరికాదు. అమరావతిలో ఎంత వరద వచ్చినా ఇబ్బంది లేకుండా నెదర్లాండ్స్ వాళ్లు డిజైన్ చేశారు. రాజధాని పనులు జరుగుతుండటంతో ఇలా జరిగింది. ఒక కంపెనీ వాళ్లు తమ ఆఫీసుకు వెళ్లేందుకు వాగుమీద రోడ్డు వేసేశారు. వర్షాలకు ముందు మట్టి తొలగించి ఉంటే సమస్య ఉండేది కాదు. రోడ్డుకు గండి పెట్టిన 24 గంటల్లోనే మొత్తం నీళ్లు వెళ్లిపోయాయి. అమరావతిని ఆపాలని చూస్తే ప్రజలే ఛీ కొడతారని నారాయణ అన్నారు.

# దేశానికి రోల్ మోడల్‌గా నైపుణ్య పోర్టల్

## అధికారులతో సమీక్షించిన మంత్రి లోకేశ్

**అమరావతి,ఆగస్ట్22(సమయజ్యోతి):**

ఓవైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధిపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. కొత్త ఉద్యోగాలు సృష్టించేందుకు చర్యలు తీసుకుంటుంది.. ఇక, ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నైపుణ్యం పోర్టల్ ను దేశానికే రోల్ మోడల్ గా నిలిచేలా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్య విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి నారా లోకేష్.. ఈ సందర్భంగా నైపుణ్యం పోర్టల్ ను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.. సెప్టెంబర్‌లో నైపుణ్యం పోర్టల్ ప్రారంభానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్ ను అనుసంధానించాలని సూచించారు నారా లోకేష్. నైపుణ్యం పోర్టల్ డెమోను ఈ సందర్భంగా మంత్రి లోకేష్ పరిశీలించారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పోర్టల్ ను అభివృద్ధి చేయలేదన్నారు లోకేష్.. రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలతో పాటు- న్యాక్, సీడాప్ ను పోర్టల్ తో అనుసంధానించనున్నట్లు- అధికారులు వివరించారు. ఏడాదికి 50 వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటు-ందని తెలిపారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3 వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్‌లో ఎన్ రోల్ చేసినట్లు- అధికారులు వివరించారు.. పరిశ్రమ అవసరాలకు తగ్గట్లు-గా యువతను సన్నద్ధం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆదేశించారు. ఇదే సమావేశంలో ఇంటర్ విద్యకు సంబంధించిన పలు అంశాల పై చర్చించారు. దృష్టి లోపం గల విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేసారు. వారికి మరిన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు..

# సూపర్ సిక్స్ అంటూ ప్రచారార్భాటం

## -రాష్ట్రంలో పడకేసిన వ్యవసాయ శాఖ-రైతులకు యూరియా అందక ఆందోళన

## -మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శలు


**నెల్లూరు,ఆగస్ట్22(సమయజ్యోతి):**

కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని గాలికి వదిలేసిందని వైసీపీ నేత, మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు సెట్టింగులు వేయించుకుని మాటలు చెప్పటం తప్ప రైతులకు చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబుకు పక్కవాళ్ళ పథకాలు కాపీ కొట్టటం తప్ప కొత్త పథకాలు ఇవ్వటం తెలియదని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్న చంద్రబాబు.. గత ప్రభుత్వ హయాంలో రైతుల కోసం ప్రణాళికాబద్ధంగా పని చేసిన జగన్.. లాభనష్టాలు బేరీజు వేసుకోకుండా రైతుల కోసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం.. రైతులకు అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాపై తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. రైతు వేషం వేసి ఒక సెట్టింగ్ క్రియేట్ చేసి మాట్లాడటం.. నాలుగు అబద్ధాలు చెప్పి రావటం తప్ప, ఇంకా ఏం చేయడం లేదన్నారు. తన లాభం తప్ప రైతులను చంద్రబాబు పట్టించుకోడు అని వైసీపీ నేత కాకాణి విమర్శించారు. రాష్ట్రంలో అసలు వ్యవసాయ శాఖ పని చేస్తుందా?.. ఒక్క పంటకు కూడా గిట్టుబాటు- ధరలు లేవు.. అతివృష్టి, అనావృష్టితో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.. పంటలు దెబ్బతిన్న చోట్ల కనీసం సమీక్షలు కూడా నిర్వహించటం లేదు.. అన్నదాతల గురించి ఆలోచించని దుర్మార్గమైన ప్రభుత్వం అని పేరు తెచ్చుకున్నారు.. చంద్రబాబు ప్రభుత్వంలో దోచుకోవడానికి మాత్రమే కూటమి నేతలు ఉన్నారు.. యూరియా పక్కదారి పడుతుందని వాళ్ల పత్రికల్లోనే వార్తలు రాశారని కాకాణి గుర్తు చేశారు. ఇక, బూస్టర్ డోస్ యూరియా రైతులకు అందకపోతే పంటలు కూడా పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని కాకాణి అన్నారు. బ్లాక్ మార్కెట్ లో బస్తాకు 200 రూపాయలకు పైగా వసూలు చేస్తున్నారు.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్బీకే లా ద్వారా రైతులను అండగా ఉన్నాం.. రైతులు యూరియా విషయంలో ఏమీ చేయలేక వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది.. యూరియా మొత్తం ముడుపులు తీసుకుని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి రైతులను ముంచారని ఆరోపించారు. ఇవాళ రైతులు యూరియా దొరక్క ఎండనక, వాననకా యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తుంది.. ఎరువుల సమృద్ధిగా ఉన్నాయని ఒకసారి చెప్తారు.. మరోసారి కొరత ఉందని ఒప్పుకుంటారు.. మీరు అసలు ఎరువులు ఏ హోల్ సేలర్ ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల్ని వ్యాపారులు దోచుకుంటుంటే మీరు తీసుకున్న చర్యలు ఏవి? అని గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు.

# కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

## -ఎరువుల కొరత లేకుండా చర్యలు-విజిలెన్స్ అధికారులను అప్రమత్తం చేసిన సిఎం

## -ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కలెక్టర్లకు సిఎస్ ఆదేశం



**అమరావతి,ఆగస్ట్22(సమయజ్యోతి):**

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు- ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ భరోసా ఇస్తోంది. అవసరానికి మించి ఎరువులు అందుబాటు-లో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని అధికారులు చెప్పారు. గతం కంటే ఇప్పుడు ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. అలాగే రైతులు కూడా అవసరానికి తగ్గట్టే యూరియాను కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వ్యవసాయ శాఖ స్పష్టం చేస్తోంది. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టిందని చెప్పారు. అలాగే ధరలు పెరగకుండా చూస్తున్నామని అధికారులు చెబుతున్నారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేపట్టింది. గత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 8,76,928 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ సంవత్సరం అదే కాలానికి 10,96,239 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగమయ్యాయి. అంటే, గత సంవత్సరం కంటే 2,19,311 మెట్రిక్ టన్నులు అధికంగా ఎరువులను రైతులు కొనుగోలు చేశారు. యూరియా వినియోగం 2024లో 3,74,290 మెట్రిక్ టన్నుల నుంచి ఈసారి 4,57,727 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది 83,436 మెట్రిక్ టన్నుల అధిక వినియోగాన్ని సూచిస్తోందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. డీఏపీ వినియోగం 1,17,582 మెట్రిక్ టన్నుల నుంచి 1,37,884 మెట్రిక్ టన్నులకు పెరిగి 20,302 మెట్రిక్ టన్నుల పెరుగుదల కన్పిస్తోన్న విషయాన్ని అధికారులు వివరిస్తున్నారు. పొటాష్ వినియోగం 39,054 మెట్రిక్ టన్నుల నుంచి 54,276 మెట్రిక్ టన్నులకు పెరిగి 15,222 మెట్రిక్ టన్నుల మేర పెరిగిందని అధికారులు చెబుతున్నారు. ఇక కాంప్లెక్స్ ఎరువులు 2,83,866 మెట్రిక్ టన్నుల నుంచి 3,74,229 మెట్రిక్ టన్నులకు చేరి 90,363 మెట్రిక్ టన్నుల వినియోగం ఎక్కువైంది. సూపర్ ఫాస్ఫేట్ వినియోగం కూడా 62,136 మెట్రిక్ టన్నుల నుంచి 72,123 మెట్రిక్ టన్నులకు పెరిగి 9,987 మెట్రిక్ టన్నుల పెరుగుదల కనబరిచిందని అధికారులు చెప్పారు. యూరియా...ఎరువుల కొరత రాకుండా నెలవారీ సరఫరా ప్రణాళికలు అమలు చేసి, అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటు-లోకి తీసుకువస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కొందరు రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారని దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్ కోసమే కాకుండా.. రబీ సీజన్ నిమిత్తమూ ఇప్పుడే ఎరువులను కొనుగోలు చేస్తున్నట్టు- తాము గుర్తించినట్టు- అధికారులు వివరిస్తున్నారు. రబీ సీజన్లో కూడా ఎరువులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని... రబీ సీజన్ నిమిత్తం 9.22 లక్షల మెట్రిక్ టన్నుల మేర ఎరువులు ఏపీకి కేటాయించారని అధికారులు చెబుతున్నారు. రైతులకు యూరియా సరఫరాలో ఇబ్బంది లేకుండా ఉండేలా అందుబాటు-లో ఉంచామని వెల్లడిస్తున్నారు. యూరియా, ఎరువుల సరఫరా ఎక్కువగా ఉందని అధికారులు వివరించారు. ఇంతే కాకుండా.. రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు ఎరువుల కేటాయింపులను పెంచుతున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. అందుబాటులో ఉన్న ఎరువుల్లో ఇకపై 70 శాతం ఎరువులను మార్క్ ఫెడ్ కు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఎరువుల సరఫరా విషయంలో నిత్యం ట్రాకింగ్ పెట్టేలా చూడాలని... బ్లాక్ మార్కెట్టుకు తరలించిన వారిపై కేసులు పెట్టాలని.. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

# ఎన్డీఏలో ఉంటూ ఇతరులకు ఎలా మద్దతు ఇస్తాం

## రాధాకృష్ణన్ ను కలిసి అభినందించిన చంద్రబాబు

**న్యూఢిల్లీ,ఆగస్ట్22(సమయజ్యోతి):**

దేశం గౌరవించదగిన వ్యక్తి ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దిల్లీలో శుక్రవారం సీఎం ఆయన్ను కలిసి అభినందించారు. అనంతరం మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశాయి. ఆయనకు మా మద్దతు ఉంటుందని చెబుతూ అభినందనలు తెలిపాను. దేశానికి, ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ గౌరవం తీసుకొస్తారు. ఎన్నికల ముందు నుంచి ఎన్డీయేలో తెదేపా ఉంది. ఆ అభ్యర్థికే మా మద్దతు ఉంటుంది. తెలుగువాడు అన్నప్పుడు గెలిచే అవకాశం ఉంటేనే అభ్యర్థిని పెట్టాలి. గెలిచే అవకాశం లేకపోయినా



అభ్యర్థిని పెట్టి ఇండియా కూటమి రాజ కీయం చేస్తోంది. ఎన్డీయేలో ఉన్నప్పుడు ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తాం?అని చంద్ర బాబు అన్నారు. కూటమికి కట్టుబడి వెళతామని అన్నారు. ఉపరాష్ట్రపతిగా రాధా కృష్ణన్‌ను గెలిపిస్తామని అన్నారు. చంద్రబాబు వెంట తెలుగు పార్టీకి చెందిన మంత్రులు, ఎంపిలు ఉన్నారు.

# రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడు

## జట్టుకు ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టత ఉంది

## భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్



టీం ఇండియా స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ టీ20, టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు. దీని కారణంగా, అతను ఇకపై ఒకే ఫార్మాట్‌లో, అంటే వన్డేలో మాత్రమే ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ఈ ఫార్మాట్ కెప్టెన్సీ కూడా అతనికి దగ్గరగా ఉంది. కానీ ప్రస్తుతం, రోహిత్ వన్డే క్రికెట్ నుండి రిటైర్ కావాల్సి వస్తుందని నివేదికలు వస్తున్నాయి. దాంతో వన్డేల్లో కూడా కొత్త కెప్టెన్ అన్వేషణలో బీసీసీఐ పడింది. శ్రేయస్ అయ్యర్‌ను వన్డే కెప్టెన్ అంటూ పేర్కొంటున్నారు. ఈ చర్చ సందర్భంగా, భారత లెజెండ్ రోహిత్ శర్మ కెప్టెన్సీపై పెద్ద ప్రకటన చేశాడు. దీని కారణంగా, ఇప్పుడు రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచ కప్ వరకు కొనసాగుతారని చర్చ జరుగుతోంది.నిజానికి, ఈ లెజెండ్ మరెవరో కాదు, భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్. రోహిత్ శర్మతో కలిసి పనిచేసిన తన అనుభవాన్ని రాహుల్ ద్రవిడ్ పంచుకున్నారు. ఆర్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ, రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతూ, 'ఇది నిజంగా చాలా బాగుంది. అన్నింటికంటే ముందు, రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడని నేను ఎప్పుడూ భావించాను. మొదటి రోజు నుండి, జట్టును ఎలా నడపాలి మరియు అతనికి ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టంగా ఉంది. కెప్టెన్ మరియు కోచ్ మధ్య ఏదైనా సంబంధంలో, ముఖ్యంగా నేను కోచ్ చేసే విధానంలో ఇది చాలా ముఖ్యం.జట్టు కెప్టెన్‌దేనని మరియు అతని మార్గంలో నడపబడాలని రాహుల్ ద్రవిడ్ నమ్ముతాడు. అతను ఇలా అన్నాడు, "జట్టు కెప్టెన్‌దేనని నేను ఎప్పుడూ నమ్ముతాను. నేను ఒక ఆటగాడిని మరియు కెప్టెన్‌ని కూడా కానీ కెప్టెన్ అతను వెళ్లాలనుకునే దిశలో నడిపించాలి. మీరు అతనికి మద్దతు ఇవ్వాలి మరియు ఇందులో అతనికి సహాయం చేయాలి."రోహిత్ 2007లో అంతర్జాతీయంగా అరంగేట్రం చేసి 2021లో రెగ్యులర్ కెప్టెన్ అయ్యాడు. రోహిత్ తన అనుభవం నుండి చాలా ప్రయోజనం పొందాడని ద్రవిడ్ నమ్ముతాడు. ముఖ్యమైన విషయాలను అర్థం చేసుకోవడానికి కెప్టెన్‌కు మీరు సహాయం చేయాలి. కానీ రోహిత్ విషయంలో, అతను జట్టు నుండి ఏమి కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని కోరుకుంటున్నాడో, అతను ఎలా నిర్వహించాలనుకుంటున్నాడో అతనికి చాలా స్పష్టంగా ఉందని నేను భావించాను. "అతనికి సంవత్సరాల అనుభవం ఉంది మరియు అది సహాయపడింది" అని రాహుల్ ద్రవిడ్ అన్నారు.ఇంతలో, రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతున్న వైపు ఏమిటంటే, ఏక్తా ఖచ్చితంగా వన్డే కెప్టెన్‌గా ఉంటాడు. సెలెక్టర్లు కూడా ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తారు.2021 చివరిలో రాహుల్ ద్రవిడ్ భారత జట్టుకు ప్రధాన కోచ్ అయ్యాడు. ఆ సమయంలో, రోహిత్ శర్మకు వన్డే మరియు టి 20 జట్ల కెప్టెన్సీ కూడా ఇవ్వబడింది. కొన్ని నెలల తర్వాత, రోహిత్ టెస్ట్ జట్టుకు కూడా కెప్టెన్ అయ్యాడు. రాహుల్ ద్రవిడ్ మరియు రోహిత్ శర్మ జంట 2024లో 11 సంవత్సరాల తర్వాత భారతదేశానికి ఐసిసి ట్రోఫీని తెచ్చిపెట్టింది. భారతదేశం దక్షిణాఫ్రికాను ఓడించి టి 20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ప్రపంచ కప్ తర్వాత ద్రవిడ్ పదవీకాలం ముగిసింది.

## రింకూ సింగ్ సూపర్ సెంచరీ



2025 ఆసియా కప్ టోర్నమెంట్ ముంగిట టీమ్ఇండియా ఫ్యాన్స్?కు అదిరే న్యూస్. ఆల్?రౌండర్ రింకూ సింగ్ సూపర్ సెంచరీతో రఫ్ఫాడించాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. రింకూ సూపర్ సెంచరీతో తన జట్టుకు విజయం కట్టబెట్టాడు. ప్రస్తుతం రింకూ ఇన్నింగ్స్? వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది.రింకూ సింగ్ ప్రస్తుతం యూపీ టీ20 లీగ్?లో ఆడుతున్నాడు. ఈ టోర్నీలో రింకూ మేరఠ్ మావెరిక్స్ జట్టుకు ప్రాతనిధ్యం వహిస్తున్నాడు. తాజాగా గోరఖ్?పుర్?తో లఖ్?నవూ స్టేడియంలో జరిగిన మ్యాచ్?లో రింకూ శతకం బాది ఔరా అనిపించాడు. 168 పరుగుల ఛేదనలో 48 బంతుల్లోనే అజేయంగా 108 పరుగులు బాది మరో 7 బంతులు మిగిలుండగానే జట్టును గెలిపించాడు. ఈ ఇన్నింగ్స్?లో 8 సిక్స్?లు, 7 ఫోర్లు ఉండడం విశేషం. అయితే మేరఠ్ 168 పరుగుల ఛేదనలో 38 రన్స్?కే 4 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన రింకూ గోరఖ్?పుర్ జట్టు బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఫోర్లు, సిక్సర్లతో మైదానాన్ని ఊపేశాడు. ఈ క్రమంలోనే వాసు వాట్స్ బౌలింగ్?లో వరుసగా మూడు సిక్సర్లు బాది అదరగొట్టాడు. దీంతో 45 బంతుల్లోనే రింకూ శతకం పూర్తి చేశాడు. కాగా, రీసెంట్?గా బీసీసీఐ ప్రకటించిన ఆసియా కప్ టోర్నీకి రింకూ సింగ్ ఎంపికయ్యాడు. భారత క్రికెట్ జట్టులోని 15 మంది సభ్యుల బృందంలో రింకూకు చోటు దక్కింది. అయితే శ్రేయస్ అయ్యర్ లాంటి ఆటగాడిని వదిలిపెట్టి, రింకూను ఎంపిక చేయడంపై విమర్శలు వచ్చాయి. అతడు 2025 ఐపీఎల్?లో ఆకట్టుకోలేదని, అదే టోర్నీలో అయ్యర్ 500ం పరుగులు చేశాడని నెటిజన్లు విమర్శలు చేశారు. అయితే ఆ విమర్శలను రింకూ తన తాజా ఇన్నింగ్స్?తో తిప్పికొట్టాడు. తన తుఫాన్ సెంచరీతోనే అన్నింటికీ సమాధానం ఇచ్చాడు. వచ్చే నెల 09న ఆసియా కప్ టోర్నీ ప్రారంభం కానున్న నేపథ్యంలో రింకూ సెంచరీతో రాణించడం భారత్?కు కలిసొచ్చే అంశం. ప్రస్తుతం అతడు యూపీ లీగ్?లో ఆడుతున్నాడు. ఇది రింకూకు ప్రాక్టీస్?గానూ ఉపయోగపడుతుంది. అతడు ఇదే ఫామ్ కొనసాగిస్తే, భారత్?కు భారీ స్కోర్లు ఖాయం. ఈ టోర్నీలో టీమ్ఇండియా తొలి మ్యాచ్? సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. ఆ తర్వాత 14న పాకిస్థాన్, 19న ఒమన్?తో తలపడనుంది.

# సొంతగడ్డపై ఆస్ట్రేలియాకు ఘోర పరాభావం

## మూడు వన్డేల సిరీస్ 2-0తో కోల్పోయిన ఆసీస్

## 84 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఘనవిజయం



సొంతగడ్డపై ఆస్ట్రేలియా జట్టుకు ఘోర పరాభావం ఎదురైంది. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో ఆసీస్ కోల్పోయింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో సౌతాఫ్రికా 84 పరుగుల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. బ్యాటింగ్‌లో మాథ్యూ బ్రిట్జ్‌కే, ట్రిస్టన్ స్టబ్స్ రాణించగా.. బౌలింగ్‌లో లుంగి ఎంగిడి ఆసీస్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 49.1 ఓవర్లలో 277 పరుగులు చేసింది. మాథ్యూ బ్రీట్జ్‌కే (78 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సలతో 88), ట్రిస్టన్ స్టబ్స్(87 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 74)హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడమ్ జంపా(3/63) మూడు వికెట్లు తీయగా.. నాథన్ ఎల్లిస్(2/46), మార్నస్ లబుషేన్(2/19) రెండేసి వికెట్లు పడగొట్టారు. జోష్ హాజెల్ వుడ్ ఓ వికెట్ తీసాడు. అనంతరం ఆస్ట్రేలియా 37.4 ఓవర్లలో 193 పరుగులకే ఆలౌటైంది. జోష్ ఇంగ్లీస్(74 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సలతో 87) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి(5/42) ఐదు వికెట్లు తీయగా.. నంద్రే బర్గర్(2/23), సేనరన్ ముత్తుసామీ(2/30) రెండేసి వికెట్లు పడగొట్టారు. తొలి వన్డేలోనూ ఆసీస్ 84 పరుగులతో చిత్తయ్యింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ ఆస్ట్రేలియా బ్యాటర్లు విఫలమయ్యారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే ఆదివారం జరగనుంది.

## ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మూడుసార్లు తలపడే అవకాశం

ఆసియా కప్ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి కొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఆసియా కప్ కోసం భారత్ కూడా టీమ్ ఇండియాను ప్రకటించింది. అయితే ఈసారి భారత్, పాకిస్తాన్ మధ్య అతిపెద్ద మ్యాచ్ చూడవచ్చు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇది మొదటి క్రికెట్ మ్యాచ్. ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు మూడుసార్లు తలపడే అవకాశం ఉంది. ఆసియా కప్‌లో టీమ్ ఇండియా తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 10న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్టుతో ఆడనుంది. అదే సమయంలో పాకిస్తాన్ తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 12న ఒమాన్‌తో ఆడనుంది. అయితే, సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌పై అందరి దృష్టి ఉంటుంది, ఎందుకంటే ఈ రోజున భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మొదటి క్రికెట్ మ్యాచ్ ఇది. ఈ మ్యాచ్ దుబాయ్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం, భారత్-పాక్ మధ్య ఈ మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఆసియా కప్‌లో జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ లో భారత్, పాకిస్తాన్, ఒమన్, యూఏఈ ఉన్నాయి. గ్రూప్ లో ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్ చైనా ఉన్నాయి. ఈ రెండు గ్రూపుల నుంచి 2-2 జట్లు సూపర్ 4కి చేరుకుంటాయి. గ్రూప్ %ూ% నుంచి భారత్, పాకిస్తాన్ అర్హత సాధిస్తే, సూపర్-4లో మరోసారి రెండు జట్ల మధ్య పోటీని చూడవచ్చు.

## అరుదైన రికార్డ్‌ను అందుకున్న మాథ్యూ బ్రీట్జ్‌కే



సౌతాఫ్రికా బ్యాటర్ మాథ్యూ బ్రీట్జ్‌కే చరిత్ర సృష్టించాడు. 54 ఏళ్ల వన్డే క్రికెట్ చరిత్రలోనే మరే ఆటగాడు సాధించిన అరుదైన రికార్డ్‌ను అందుకున్నాడు. అరంగేట్రం నుంచి వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో 50ం స్కోర్లు సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో రెండో వన్డేల మాథ్యూ బ్రీట్జ్‌కే 78 బంతుల్లో 88 పరుగులు చేయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో అతను టీమిండియా మాజీ క్రికెటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు. సిద్దూ కూడా తన కెరీర్‌ను నాలుగు హాఫ్ సెంచరీలతో ప్రారంభించాడు. అయితే అందుకు అతను ఐదు మ్యాచ్‌లు తీసుకున్నాడు. ఇందులో ఒక మ్యాచ్‌లో సిద్దూ బ్యాటింగ్ చేయలేదు. ఇన్నాళ్లకు మాథ్యూ బ్రీట్జ్‌కే వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో 50 ప్లస్ స్కోర్లు చేశాడు. న్యూజిలాండ్‌తో అరంగేట్ర మ్యాచ్‌లోనే 150(148) సెంచరీ బాదిన బ్రీట్జ్‌కే.. పాకిస్థాన్‌పై(84 బంతుల్లో 83), ఆస్ట్రేలియాపై 56 బంతుల్లో 57, 78 బంతుల్లో 88 పరుగులు చేసి ఈ రికార్డ్ అందుకున్నాడు.ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 84 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 49.1 ఓవర్లలో 277 పరుగులు చేసింది. మాథ్యూ బ్రీట్జ్‌కే(78 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సలతో 88), ట్రిస్టన్ స్టబ్స్(87 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 74)హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడమ్ జంపా(3/63) మూడు వికెట్లు తీయగా.. నాథన్ ఎల్లిస్(2/46), మార్నస్ లబుషేన్(2/19) రెండేసి వికెట్లు పడగొట్టారు. జోష్ హాజెల్ వుడ్ ఓ వికెట్ తీసాడు. అనంతరం ఆస్ట్రేలియా 37.4 ఓవర్లలో 193 పరుగులకు ఆలౌటైంది. జోష్ ఇంగ్లీస్(74 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సలతో 87) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు.



## ఆసియా కప్ కోసం పాకిస్తాన్ జట్టు

సల్మాన్ ఆగా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారిస్ (వికెట్ కీపర్), హారిస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీం, సాహిబ్‌జాదా ఫర్హాన్, సామ్ అయూబ్, సల్మాన్ మిర్జా, షాహీన్ అఫ్రిది మరియు సుఫియాన్ ముఖీమ్.

## ఆసియా కప్‌కు టీమ్ఇండియా జట్టు

**సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చకరవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్, హర్షిత్ రానా, రింకూ సింగ్**

## ఆసియా కప్ కోసం భారత జట్టు

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివం దూబే, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా మరియు రింకు సింగ్.

# చిరుకు అభినందల వెల్లువ


## బర్త్‌డే విషెస్ తెలిపిన బాబు

ఇక చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న మెగా 157 సినిమా టైటిల్ గ్లింప్స్ బర్త్‌డే సందర్భంగా విడుదలైంది. చిరు లుక్ ఆకట్టుకుంటూ అభిమానుల్లో కొత్త ఉత్సాహం నింపింది. 70 ఏళ్ల వయసులోనూ యంగ్ అండ్ ఎనర్జిటిక్, ఇన్‌స్పైరింగ్ లీడర్‌గా నిలుస్తున్న చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ, దేశం అంతటా అభిమానుల సందడి కొనసాగుతోంది. మెగాస్టార్ చిరంజీవి గారికి హృదయపూర్వక 70వ జన్మదిన శుభాకాంక్షలు. సినీ ప్రయాణం, ప్రజా జీవితం, సేవా కార్యక్రమాల్లో మీ విశిష్టమైన ప్రస్థానం లక్షలాది మందికి ఎంతో స్ఫూర్తినిచ్చింది. మీ ఉదారత, అంకితభావంతో మరెన్నో జీవితాలకు వెలుగునిస్తూ ముందుకు సాగాలని కోరుకుంటు-న్నాను. ఆనందం, ఆరోగ్యంతో మీరు సంతోషంగా కలకాలం జీవించాలని ఆకాంక్షిస్తున్నా' అంటూ ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.



## మన శంకర వరప్రసాద్ టైటిల్ ఖరారు

### వెంకటేశ్ వాయిస్‌తో విడుదల



మెగా157 । మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 2025 పుట్టినరోజు మరపురాని వేడుకగా మారబోతోంది. ఫ్యాన్స్ ఆశించినట్లుగానే క్రేజీ అప్‌డేట్స్ వరుసబెట్టి వచ్చేస్తున్నాయి. మెగా అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిరంజీవి - అనిల్ రావిపూడి సినిమా -టైటిల్, గ్లింప్స్ ఎట్టకేలకి విడుదలైంది.చిరంజీవి -అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా -టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు అనే -టైటిల్ కొద్ది రోజులుగా ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతుండగా, అదే -టైటిల్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ -టైటిల్‌ను విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్‌తో అందించడం స్పెషల్ హైలైట్. చిరంజీవి, వెంకటేష్ మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో, ఈ ప్రాజెక్ట్‌లో వెంకీ కీలక పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ లో చిరంజీవి సూట్ ధరించి సిగరెట్ తాగుకుంటూ అలా వస్తుండడం చూసి ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. చివరిలో గుర్రం పట్టుకొని నడుచుకుంటూ వచ్చే షాట్ కూడా అదిరిపోయింది. ఇక మన శంకర వర ప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అంటూ వెంకీ చెప్పడం మరో హైలైట్ అయింది. ఈ సినిమా 2026 సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతోంది. గతంలో అనిల్ - వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 వంటి హిట్ కామెడీ ఎంటర్-టైనర్లు సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన నేపథ్యం చూస్తే, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ కావొచ్చన్న అంచనాలు బలపడుతున్నాయి. చిరంజీవి నటిస్తున్న ఫ్యాంటసీ డ్రామా 'విశ్వంభర' నుంచి గ్లింప్స్ ఇప్పటికే రిలీజ్ కాగా, ఇది అలరించింది. ఈ చిత్రం 2026 వేసవిలో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఇక ఈ రోజు సాయంత్రం చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో మరో కొత్త సినిమా అనౌన్స్‌మెంట్ ఉంటు-ంది. 'వాల్తేరు వీరయ్య' తరహాలోనే మాస్ మజా ఉన్న సినిమా ఉండబోతుందని సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది.

# మెగాస్టార్‌కు అభినందనల వెల్లువ

## బర్త్‌డే విషెస్ తెలిపిన ప్రముఖులు

'పునాది రాళ్లు' చిత్రంతో తన కెరీర్‌కు పునాది వేసుకొని 'స్వయంకృషి'తో ఉన్నత శిఖరాలను అధిరోహించిన మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. దీంతో ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అభిమానులు, అగ్ర కథనాయకులు ఆయనతో తమకున్న అనుబంధాన్ని పంచుకుంటూ విషెస్ చెబుతున్నారు. 'హ్యాపీ బర్త్‌డే.. వన్ అండ్ ఓన్లీ మెగాస్టార్ చిరంజీవి గారు' అంటూ అల్లు అర్జున్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో కలిసి డ్యాన్స్ చేస్తోన్న ఫొటోను పంచుకున్నారు. పుట్టినరోజు శుభాకాంక్షలు డియర్ చిరంజీవి. ఎప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో చేసుకోవాలని కోరుకుంటున్నాను అంటూ వెంకటేశ్ విషెస్ తెలిపారు. చరిత్రలో చిరస్థాయిగా.. మా గుండెల్లో చిరుస్థాయిగా. లవ్‌యూ బాస్. హ్యాపీ బర్త్‌డే అంటూ దర్శకుడు హరీశ్ శంకర్ తెలిపారు. నేను చూసిన మొదటి హీరో మా మామయ్య. ఆయన జీవితం నాకు ఆదర్శం. మామ చేతి నడకే ఈ రోజు నా పయనం. ఆయన నేర్పిన నడవడికే ఓ జీవిత పాఠం. మామయ్యే నా సర్వస్వం. కష్టమైనా, సుఖమైనా.. ఆయన తోడుంటే అదే కొండంత ధైర్యం. మామయ్య మాటే నాకు శాసనం. ఎప్పటికీ ఆయనే నా బలం. మీ మెగాస్టార్.. మన మెగాస్టార్.. నా ముద్దుల మామయ్య చిరంజీవి గారికి జన్మదిన శుభాకాంక్షలు అని సాయి దుర్గా తేజ్ తెలిపారు. మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు. విశ్వంభర గ్లింప్స్, విజువల్స్ అద్భుతంగా ఉన్నాయని నారా రోహిత్ పేర్కొన్నారు. సెన్సేషన్‌కు 70 ఏళ్లు.. కాలం గడుస్తున్నకొద్దీ మీపై ప్రేమ ఎప్పటికీ పెరుగుతూనే ఉంటుంది. నాలాంటి మిలియన్ల మందిలో స్ఫూర్తి నింపినందుకు కృతజ్ఞతలు సర్ అంటూ తేజ సజ్జా అభిమానం చాటుకున్నారు. ఇండియన్ సినిమా గాడ్ ఫాదర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీ సినీ ప్రయాణం ఎంతోమందికి ఆదర్శం. మీ ఎనర్జీ ఓ అద్భుతం. మీ తదుపరి సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా అని మంచు మనోజ్ అన్నారు. భారతీయ సినిమాకు గర్వకారణం, మిలియన్ల మంది హృదయస్పందన మా అన్నయ్య మెగాస్టార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు బాబీ అభిమానం వెలిబుచ్చారు. తనను తాను శిల్పంగా మలచుకొని కొన్ని తరాల్లో స్ఫూర్తినింపిన పద్మవిభూషణ్ చిరంజీవికి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు అని దర్శకుడు వంశీ పైడిపల్లి అన్నారు.

నీకు తమ్ముడిగా పుట్టడం నా అదృష్ట మంటూ చిరంజీవికి పవన్ విషెస్ చెప్పగా.. నీకు అన్నయ్యని అయినందుకు ఎంతో ఆనందంగా ఉందని చిరు అన్నారు. మెగాస్టార్ చిరంజీవి నేడు 70వ పుట్టినరోజు చేసుకుంటు-న్నారు. ఈసందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో పవన్ ఆయనకు విషెస్ చెప్పారు. ఆ శుభాకాంక్షలకు చిరంజీవి స్పందిస్తూ ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ్ముడికి ప్రేమతో ఓ నోట్ విడుదల చేశారు. తమ్ముడు కల్యాణ్.. ప్రేమతో నీవు పంపిన పుట్టినరోజు శుభాకాంక్షలు అందాయి. అందులోని ప్రతి మాట.. ప్రతి అక్షరం నా హృదయాన్ని తాకింది. నన్ను చూసి నువ్వెంత (శూశ ఔశశా) గర్విస్తున్నావో.. నీ విజయాల్ని, నీ పోరాటాన్ని నేనూ అంతగా ఆస్వాదిస్తున్నాను. నీ కార్యదీక్ష, పట్టుదల చూసి ప్రతి క్షణం గర్వపడుతూనే ఉన్నా. నిన్ను నమ్మినవాళ్లకు ఏదో చేయాలన్న తపనే నీకు ఎప్పటికప్పుడు కొత్త శక్తిని ఇస్తుంది. ఈ రోజు నీ వెనక కోట్లాదిమంది జన సైనికులు ఉన్నారు. ఆ సైన్యాన్ని ఓ రాజువై నడిపించు. వాళ్ల ఆశలకు, కలలకు కొత్త శక్తినివ్వు. అభిమానుల ఆశీర్వాదం, ప్రేమ నీకు మెండుగా లభిస్తూనే ఉండాలి. ఓ అన్నయ్యగా నా ఆశీర్వ చనాలు ఎప్పుడూ నీకు ఉంటాయి. నీ ప్రతి అడుగులోనూ విజయం నిన్ను వరించాలని ఆ భగవంతుడ్ని కోరుకుంటు-న్నాను' అంటూ అరుదైన ఫొటోలను షేర్ చేశారు.

# బాస్ పండగకు వస్తున్నాడు


## చిరు సినిమాపై అనిల్ రావిపూడి

'మన శంకరవరప్రసాద్‌గారు'లో వీఎఫ్‌ఎక్స్ చాలా తక్కువ వాడామని అనిల్ రావిపూడి చెప్పారు. చిన్నప్పటినుంచి చిరంజీవి సినిమాలు చూస్తూ పెరిగానన్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ నటిస్తున్న చిత్రానికి 'మన శంకరవరప్రసాద్‌గారు' అనే -టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ టైటిల్ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో అనిల్ మాట్లాడుతూ చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని తెలిపారు. ఈ గ్లింప్స్‌తో సినిమా ఎలా ఉండనుందో అని హింట్ ఇచ్చాను. నేను చిన్నప్పటినుంచి చిరంజీవి సినిమాలు చూస్తూ పెరిగాను. నాకు ఆయన నటించిన రౌడీ అల్లుడు, గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు సినిమాలు చాలా ఇష్టం. ఈ మాట ఎన్నోసార్లు చెప్పాను. మీరందరూ చిరంజీవిని ఎలా చూడాలనుకుంటున్నారో దానికి రెండింతలు 'మన శంకరవరప్రసాద్‌గారు'లో చూస్తారు. పాటలు, వినోదం అన్నీ అద్భుతంగా వచ్చాయి. ఆయన అసలు పేరు శివశంకర వరప్రసాద్‌ను కాస్త మార్చి 'మన శంకరవరప్రసాద్‌గారు' అని పెట్టాం. -టైటిల్ గ్లింప్స్ వీడియోకు వాయిస్ ఓవర్ ఇచ్చినందుకు వెంకటేశ్‌కు థాంక్స్. ప్రస్తుతానికి ఆయన వాయిస్ మాత్రమే విన్నారు. త్వరలోనే ఆయన సినిమాలో ఎంట్రీ-ఇవ్వనున్నారు. చిరంజీవి- వెంకటేశ్ కాంబో ఎలా ఉంటుందో ఈసారి సంక్రాంతికి సర్‌ప్రైజ్‌తో చూస్తారు. ఆ సర్‌ప్రైజ్‌లు అన్నీ ఒక్కొక్కటిగా రివీల్ చేస్తాం అన్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన చిరంజీవికి ధన్యవాదాలు. ఆయన పాట, ఆట, మ్యానరిజమ్స్, ఫైట్స్, లుక్స్‌ను అభిమానించని వారు, అనుకరించని వారు ఎవరూ ఉండరు. ఎక్కడో ఒకచోట ఆయనని అనుకరిస్తూనే ఉంటారు. కచ్చితంగా ఈ సినిమా మీ అంచనాలను అందుకుంటుంది. ఇందులో ఆయన కనిపించిన లుక్ ఒరిజినల్. వీఎఫ్‌ఎక్స్ చాలా తక్కువ వాడాం. 5 శాతం వీఎఫ్‌ఎక్స్ కూడా లేవు. చిరంజీవి ఈ లుక్ కోసం ఎంతో కష్టపడ్డారు. అది నా అదృష్టం. బాస్ పండగకు వస్తున్నాడు..' అని అనిల్ రావిపూడి తెలిపారు.



# సరదాగా సాగిన...పరదా మూవీ

చాలా రోజుల తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన మరో నాయికా ప్రధానమైన చిత్రం 'పరదా' . కమర్షియల్ సినిమాల్లో సగటు-హీరోయిన్‌గా, పక్కింటి అమ్మాయిగానే కనిపించిన అనుపమ పరమేశ్వరన్ ఇందులో ప్రధాన పాత్రధారి. యువ దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. పడతి అనే ఓ కల్పితమైన ఊరు నేపథ్యంలో సాగే కథ ఇది. అక్కడ ప్రతి యువతీ పరదా కప్పుకొనే తిరగాలనేది ఆచారం. పరదా తీసినట్టు- రుజువైతే మాత్రం గ్రామ దేవత జ్వాలమ్మ ముందు ఆత్మార్పణ చేసుకోవాల్సి ఉంటుంది. అనాదిగా వస్తున్న ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న ఊరి యువతి సుబ్బు (అనుపమ పరమేశ్వరన్) ఊహించని రీతిలో చిక్కుల్లో పడుతుంది. పరదా లేని ఆమె ఫొటో బయటకి రావడమే అందుకు కారణం. తాను ఆచారాన్ని తప్పలేదని వేడుకున్నా... ఆత్మార్పణ చేసుకోవాల్సిందే అని ఊరి ప్రజలు తీర్మానం చేస్తారు. ఒక పక్క తాను మనసిచ్చిన రాజేశ్ (రాగ్ మయూర్)తో నిశ్చితార్థానికి సిద్ధం అవుతుండగానే ఇదంతా జరుగుతుంది. ఆచారం ప్రకారం ప్రాణాలైనా వదలాలి, లేదంటే తప్పు చేయలేదనైనా నిరూపించుకోవాలని కోరతారు ఊరి ప్రజలు. దాంతో సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకోవడం కోసం ధర్మశాలకి పయనం కావాల్సి వస్తుంది. ఆ ప్రయాణం ఎలా సాగింది? తనకి తోడుగా నిలిచిన రత్న (సంగీ), అమిష్ట (దర్శన రాజేంద్రన్) ఎవరు? ఇంతకీ పరదా లేని సుబ్బు ఫొటో ఎలా బయటికొచ్చింది? పడతి అనే ఊరు అనుసరిస్తున్న కఠినమైన ఆ కట్టుబాటు- వెనక చరిత్ర ఏమిటి?సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకుందా లేదా అన్నకథలో సాగిందీ సినిమా. అప్పుడప్పుడూ కొత్త కథలు అరుదుగా వస్తుంటాయి. చాలా రోజుల తర్వాత తెలుగు తెరపైకి వచ్చిన ఓ కొత్త కథ... 'పరదా'. హీరో, హీరోయిన్, కమర్షియాలిటీ-... తరహా లెక్కల్ని పట్టించుకోకుండా చేసిన ఓ సాహసోపేతమైన ప్రయత్నం. ముగ్గురు మహిళల స్నేహాల్ని, ఒకరి సమస్య కోసం ముగ్గురూ కలిసి చేసిన స్వేచ్ఛా విహారాన్ని అందంగా, ఆలోచన రేకెత్తించేలా ఆవిష్కరిస్తుంది. దైనందిన జీవితాల నుంచి బయటికొచ్చి చేసిన ఆ ప్రయాణం వాళ్లకు ఏం నేర్పింది?వాళ్లలో ఎలాంటి మార్పుని తీసుకొచ్చింది? సమాజం ముందు ఎలాంటి ప్రశ్నల్ని లేవనెత్తిందన్నది ఇందులో కీలకం. లింగ సమానత్వం అంశాన్ని ఓ కొత్త కోణంలో ఆవిష్కరించిదీ చిత్రం. సమానత్వం అంశం ఎప్పుడు ప్రస్తావనకి వచ్చినా అవతలి వాళ్లవైపు వేళ్లు వెళుతుంటాయి. కానీ, ఈ సినిమా అందుకు భిన్నమైన విషయాల్నీ ప్రస్తావించింది. మనుషుల్లో మార్పుని, ఆ అవసరాన్ని సూచిస్తుంది. అయితే, చెబుతున్న కథ కొత్తదైనా... పాతదైనా తెరపై ఎంత ఆసక్తికరంగా సాగిందన్నదే కీలకం. సన్నివేశాలన్నీ ఒక విహారయాత్ర డాక్యుమెంటేషన్‌లా అనిపిస్తుంది తప్ప, కథ కథనాలు ఏమాత్రం ఆసక్తిని రేకెత్తించవు. ముగింపుతోపాటు- పతాక సన్నివేశాలు ఆకట్టు-కుంటాయి. సుబ్బు పాత్రలో ఒదిగిపోయింది అనుపమ పరమేశ్వరన్. ప్రతి సినిమాలోనూ తన కళ్లతోనే భావాలు పలికించే ఆమె ఈ సినిమాలో ఎక్కువభాగం సన్నివేశాల్లో పరదా కప్పుకొనే కనిపిస్తూ ఉంటుంది.




EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685